ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఉదయం
విజయవాడ
గురువారం
16-5-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

పుటలు : 4
వెల : 18 పైసలు

ఆంధ్ర పత్రిక దినపత్రిక
చందా రేట్లు

	విడి పత్రిక	పోస్టు ద్వారా
దినపత్రిక	0-18 పైసలు	
(ఆదివారంనాడు వెలువడు ప్రత్యేకంతో కలిపి)	18 పైసలు	
	విలువు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరమునకు	రు. 62-80	70-00
ఆరు మాసములకు	రు. 31-40	35-00
మూడు మాసములకు	రు. 16-20	18-00
1 మాసమునకు	రు. 5-40	-

వైమనస్యం లేకుండా రైల్వే సిబ్బందిని పనిలోకి వెళ్ళేటట్లు చేయాలి: ప్రధానికి రాష్ట్రపతి సలహా

న్యూఢిల్లీ, మే 15 : ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈ మధ్యాహ్నం రాష్ట్రపతి భవనానికివెళ్లి, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరితో 20 నిముషాలసేపు సమావేశమయ్యారు. ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న రైల్వే సమ్మె పరిస్థితిని వారు సమీక్షించారు.

కేంద్రమంత్రివర్గ రాజకీయ వ్యవహారాల ఉపసంఘ సభ్యులు శ్రీయుతులు జగ్జీవన్‌రాం, ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ ప్రధానమంత్రి వెంట ఉన్నారు. వారు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

చర్చల దోరణిగూర్చి వెంటనే ఎలాంటి సూచన అందలేదు. ఎలాంటి వైమనస్యం లేకుండా రైల్వే సిబ్బంది తిరిగి పనిలోకి వెళ్లగలిగేట్లు చూడాలని రాష్ట్రపతి అభిప్రాయం పడినట్లు విశ్వసనీయ వర్గాలవారు తెల్పారు.

అంతకు మునుపు శ్రీమతిగాంధి కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమ్మెను అంతమొందించడానికి చర్చలు పునఃప్రారంభమయ్యేట్లు చూచేందుకు కోర్కెలు కల్పించుకొనవలసిందని ప్రముఖ ప్రతిపక్ష ఎం. పీలు అర్థించిన మీదట రాష్ట్రపతి ప్రధానమంత్రితో రైల్వేసమ్మెపై సంప్రతింపులు ప్రారంభించారు.

గత రెండురోజులలో రాష్ట్రపతి శ్రీ గిరిని రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ ఎం. ఎన్. బెరీ కూడా కలుసుకున్నారు. శ్రీ జార్జిఫెర్నాండెజు ఆదివారం కలుసుకు, సమ్మె ప్రారంభానికి ముందుగా జరిగిన మంతనాల వివరాలను వీరిద్వారా రాష్ట్రపతి తెలుసుకున్నారని తెలిసింది.

అయితే ఈ ఉదయం రాష్ట్రపతిని కలుసుకున్న కొంత మంది కాంగ్రెసు ఎం.పీలు సమ్మె రాజకీయోద్దేశ్యాలతో ప్రారంభమైనదన్న అభిప్రాయాన్ని సూచించారు.

రాష్ట్రపతి, ప్రధాన మంత్రితోను, ఆమె సీనియర్ కేబినెట్ సహచరులిద్దరితోను జరిపిన చర్చల దోరణిని గురించి అధికారికంగా తెలియలేదు.

అయితే రైల్వే కార్మికోద్యమ సంస్థాపకుడైన శ్రీ గిరి సంప్రతింపులలో కూడిన పరిష్కార మార్గం కనుగొనబడాలని గట్టి పట్టుదలతో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. రైల్వే కార్మికుల జాతీయ సమన్వయ సంఘంచే మూడు సూత్రాల పథకం తిరస్కరించబడిన దృష్ట్యా ఈ విషయమై రాష్ట్రపతి అభిప్రాయం ఏమిటో ప్రత్యేకంగా తెలియ రాలేదు.

ఆరుసూత్రాల విషయంలో ప్రభుత్వం తనవైఖరిని మార్చుకున్నట్లు సమ్మెచేస్తున్న రైల్వే కార్మికులలో అధిక సంఖ్యాకులు అభిప్రాయపడుతున్నారు. రైల్వే కార్మికులకు ఛస్వరసిన జీతాలు కూడా తొక్కిపెట్టినట్లు వీరు ఆరోపించారు.

ఆరుసూత్రాలను గురించి వివరించబడ్డ సని, సిబ్బందికి ఛస్వరసిన జీతాలు సక్రమంగా చెల్లించాలని రాష్ట్రపతి అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

బోనస్, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులతో సమానంగా జీతాల చెల్లింపు సమస్య విషయంలో, దీనివల్ల ప్రభుత్వానికి భారంపెరుగుతుందని, దీనిప్రభావాలు కూడా విస్తృతంగా ఉంటాయని రాష్ట్రపతి అభిప్రాయపడినట్లు విశ్వసించబడుతోంది.

గత సోమవారం ప్రతిపక్షాలకు చెందిన పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతిని కలుసుకుని, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు.

—:o:—

రష్యాకు భారత వాణిజ్య ప్రతినిధివర్గం

మాస్కో, మే 15 : 1974 సంవత్సరానికి సంబంధించిన భారత్, సోవియెట్ వాణిజ్య ప్రణాళిక పురోగతిని సమీక్షించేందుకు భారత ప్రతినిధివర్గం నేడు ఇక్కడకు వస్తున్నది.

ఈ వాణిజ్య ప్రణాళికలోని లక్ష్యాలను సాధించడానికి గైకొనదగు చర్యలపై వీరు చర్చలు జరుపుతారు.



న్యూఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రతిపక్ష నాయకులతో రైల్వేసమ్మె గురించి చర్చించినప్పటి చిత్రం.

రాజకీయోద్దేశ్యాలతో రైల్వే సమ్మె : రాష్ట్రపతికి కాంగ్రెసు ఎం. పీ. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 15 : కొంతమంది కాంగ్రెసు ఎం.పీ. లు ఈ ఉదయం రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరిని కలుసుకుని రైల్వే సమ్మెపై గూర్చి ఆయనతో చర్చించారు. తమలో పలువురు సంతకాలు చేసిన ఒక వినతి పత్రాన్ని కూడా వారు రాష్ట్రపతికి సమర్పించారు.

ఈ సమ్మె రాజకీయ ఉద్దేశ్యాలతో ప్రారంభించబడిందని, దీనివల్ల ప్రజలకు యిబ్బందులు కలుగుతున్నాయనీ వారు రాష్ట్రపతికి విన్నవించారు.

పరిస్థితిని గూర్చి ప్రధానమంత్రితో తాము సంప్రదిస్తున్నామని రాష్ట్రపతి హామీ యిచ్చినట్లు వారిలో ఒకరు చెప్పారు.

ప్రతిపక్షాల ఎం.పీ. లు కొందరు సోమవారంనాడు రాష్ట్రపతిని కలుసుకుని, రైల్వే సమ్మె విషయంలో జోక్యం చేసుకోవలసిందని ఆయనను కోరారు. వారికి కూడా ఆయన ఇలాంటి హామీయే యిచ్చినట్లు తెలిసింది.

రైల్వే సిబ్బందిలో తమ వాయుకత్వాన్ని ఏర్పాటుచేసుకోవడానికి ప్రయత్నించిన కొందరు నాయకులు ఈ సమ్మెను తెచ్చిపెటారనీ, తత్ఫలితంగా దేశంలో, ప్రత్యేకించి రైల్వే సిబ్బందిలో కార్మికోద్యమం 20 సంవత్సరాలు వెనుకకుపోయిందనీ కాంగ్రెసు ఎం.పీ. లు అన్నారు. చట్టబద్ధమైన అనుమతిస్తున్నందుకు వారు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, ఈ కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక శక్తులకు అవకాశం యివ్వవద్దని కోరారు. "రైల్వే సిబ్బందిని తమ వైపు త్రిప్పుకొనడంలోనూ నిత్యావసర సరుకుల తరాసను విచ్ఛిన్నం చేయడంలోను వైఫల్యం పొందిన సమ్మె నాయకులు వస్తున్న దురదృష్టకర పరిస్థితినుంచి బయటపడేందుకు మీ సహాయాన్ని కోరుతున్నారు" అని కూడా కాంగ్రెసు ఎం.పీ. లు రాష్ట్రపతికి విన్నవించారు.

—:o:—

సార్వత్రికసమ్మె : రాష్ట్రంలో బస్సుసర్వీసులకు అంతరాయం : పెక్కు పరిశ్రమల మూసివేత

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, మే 15 : రైల్వే సిబ్బంది సమ్మెకు మద్దతుగా వివిధ కార్మిక సంఘాలు యిచ్చిన సార్వత్రిక సమ్మె పిలుపు ఫలితంగా ఈవేళ రాష్ట్రంలో పెక్కు ప్రాంతాలలో రోడ్డు రవాణాకు కూడా అంతరాయం కలిగింది. రాజధానితోసు, వివిధ ముఖ్య పట్టణాలలోను పారిశ్రామిక సంస్థలు మూతపడ్డాయి. జంటనగరాలలో బ్యాంకు, బీమా ఆర్. టి. సి. ప్రధాన కార్యాలయం, సాధారణ బీమా సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు.

జంటనగరాలలో ఆర్. టి. సి. సిటీ సర్వీసులు నిలిచిపోయినందున ఈవేళ నగరంలో తిరుగాడానికి 100 ప్రయివేట్ బస్సులకు అనుమతి యిచ్చినట్లు అధికార ప్రతినిధి ఒకరు సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు. రాష్ట్రం మొత్తంమీద 2130 ప్రయివేటు బస్సులు తిరగడానికి అనుమతించామన్నారు.

రోడ్డు రవాణా సంస్థ కృష్ణా డివిజన్‌లో ఈవేళ ఉదయం 9—30 గంటలకు అన్నిమార్గాలలో బస్సులు మామూలుగా తిరిగినట్లు ఆయన చెప్పారు. విజయవాడలో దసరా పండుగ చర్యలకు తీసిన 20 మందిని అరెస్టు చేసినట్లు అధికార ప్రతినిధి తెలిపారు.

నిర్మల్‌లో మిషన్, తెలంగాణా ప్రాంతంలో రోడ్డు రవాణా సంస్థ బస్సులు తిరుగలేదు.

కర్నూలు డివిజన్‌లో ఆదోనిలో తప్ప ఇతర మార్గాలలో ఆర్. టి. సి. బస్సులు నడవినట్లు ఆయన చెప్పారు బెల్లారులో బస్సులు యథాతథంగా నడిచాయి.

హైదరాబాద్‌లోని రోడ్డు రవాణా సంస్థ ప్రధాన కార్యాలయంలో 65 శాతం సిబ్బంది పనికి గైరుహాజరయినారు. ఆర్. టి. సి. వర్క్‌షాపులోని 1050 మంది కార్మికులలో 60 మంది విధులకు హాజరయినారు.

విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, గుంటూరు ఒంగోలులో సిటీ బస్సులు తిరిగినట్లు సమాచారం అందింది.

విశాఖపట్నంలో రేవు కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. అక్కడ గల ఇతర పరిశ్రమలు మామూలుగా పనిచేస్తున్నాయి.

హైదరాబాద్‌లోని ప్రభుత్వ ముద్రణాలయంలో 600 కార్మికులలో 30 మంది మాత్రం పనికి హాజరయినారు.

జంటనగరాలలో పున్న భారీ పరిశ్రమలు, ఇండో—విప్సన్, ఇండియన్ డిటోనేటర్స్ ఐ. డి. పీ. ఎల్. మోడరన్ బేకరీ, షాలిమార్ బిస్కిట్ ఫ్యాక్టరీ వార్నర్ హిందుస్థాన్, గంగవ్రకేబుల్, వజీర్ సుల్తాన్ టుబాకో బయులాజికల్ యువాస్ మొదలయినవాటిలో సమ్మెవల్ల పని దెబ్బతిన్నది.

రాజధానిలో పాక్షికంగా బంద్

ఈ వేళ రాజధానిలో పాక్షికంగా బంద్ జరిగింది. దుకాణాలు కొన్ని మూసివేశారు. కొన్ని తెరువబడినాయి. ఆర్. టి. సి. బస్సులు నడవడంలేదు. రిక్షాలకు ఆటోలకు టాక్సీలకు గిరాకీ పెరిగింది. కొందరు సదివే ఆఫీసులకు వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ కార్మిక కాంగ్రెస్, హిందూస్థాన్ యూనియన్‌లు బంద్‌కు పిలుపునియ్యాయి. జాతీయ కార్మిక కాంగ్రెస్ వారు ఈ పిలుపును సమర్థించలేదు.

చాలా బ్యాంకులు పనిలేచేయలేదు. ప్రభుత్వ కార్యాలయాలలో హాజరు బాగానే వున్నదని అధికార ప్రతినిధి అన్నారు.

బందరులో

బందరు, మే 15 : నేడిక్కడ ఆర్. టి. సి. బస్సులు వెళ్లకుండా పికెటింగ్ చేసినందున ఈ మధ్యాహ్నం వరకు 26 మందిని అరెస్ట్ చేశారు. వీరిలో కార్మిక నాయకులు శ్రీ పేర్ని కృష్ణమూర్తి, సి.పి.ఐ. కార్యదర్శి శ్రీ ఎం. శ్రీహరిరావు, కుందేటి సుబ్బారావు కూడా ఉన్నారు.

ఇక్కడినుండి వెళ్లే బస్సులన్నీ షటిల్ సర్వీసు మాత్రమే చేస్తున్నాయి. విజయవాడ, ఏలూరు, గుంటూరు, చీరాల, మొదలైన ప్రాంతాలకు బస్సులు పంపడంలేదు. సబ్ డివిజన్ మేజిస్ట్రేటు శ్రీ ఆర్. కోదండరామిరెడ్డి, డి. ఎస్. పి. శ్రీ పీర్జా బషీర్‌బేగ్ సాయుధ పోలీసులతో పెద్ద సంఖ్యలో పహరా చేశారు. రైల్వే సమ్మెను బలపరుస్తూ బస్‌స్టాండు వద్ద సమ్మెదారులు నినాదాలు చేస్తున్నారు. తంతి తపాలా టెలిఫోన్ ఎక్చేంజి ఉద్యోగుల వల్ల బ్యాడ్జీలు ధరించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. రిక్షాలు నేడు సమ్మెలో పాల్గొన్నాయి. సిటీ బస్సులు తిరుగుతున్నాయి. సమ్మెదారులు ఒక సిటీ బస్సు అద్దాలు పగులగొట్టినట్లు తెలుస్తోంది.

ఇక్కడ రక్షణ శాఖ ఆధ్వర్యంలోని, ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ, ఎల్. ఐ. సి. అన్ని బ్యాంకులుకూడా నేడు సమ్మె చేయడంతో కార్యాలయాలన్నీ మూతపడ్డాయి. ఎల్. జి. ఐ. లు నేటి మధ్యాహ్నం విరామ సమయములో రైల్వే సమ్మెకు సానుభూతిగా ఆయా కార్యాలయాల ముందు నినాదాలు చేశారు. ఆర్.టి.సి. బస్సులకి ఖగినంత ప్రయాణికులు లేకపోయినా ప్రతిష్ఠ కోసం ఆధికారులు రూటు మీదకు బస్సులను పంపుతున్నారు. లంచంలో లభిక భాగం నిర్జీత ప్రాంతాలకు వెళ్లకుండా తిరిగివస్తున్నాయి. సాయంత్రం బహిరంగసభ పూర్తిగింపు ఉన్నాయి. (స్వ.వి.)

విజయవాడలో

విజయవాడ, మే 15 : రైల్వే సిబ్బంది సమ్మెకు సానుభూతిగా నేడు సార్వత్రిక సమ్మె జరుపవలసిందిగా వివిధ కార్మిక సంఘాలు యిచ్చిన పిలుపు ప్రభావం రోడ్డురవాణా సంస్థపై అంతగా పున్నట్లు కన్పించలేదు.

విజయవాడ డివిజన్‌లో బందరు, గుడివాడ, నూజివీడు బస్సు సర్వీసులు పూర్తిస్థాయిలో నడుస్తున్నాయని డివిజనల్ మేనేజర్ శ్రీ వెంకటనారాయణ తెలియజేశారు. కృష్ణాజిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ నేటి ఉదయం 8 గంటలకు ఇక్కడి బస్సుడిపోను సందర్శించారు. ఆ విధమ ఇక్కడి నుంచి బస్సులు ఇతర ప్రాంతములకు బయల్దేరి వెళ్లాయి. నేటి మధ్యాహ్నం 12 గంటలవరకు విజయవాడ డిపోనుంచి 100 బస్సులవరకు బయటి ప్రాంతాలకు వెళ్లవలసి వుండగా 42 బస్సులు వెళ్లాయి.

గుంటూరునుంచి అందిన వార్తల ప్రకారం అక్కడి సిబ్బంది నేటి ఉదయం 10 గంటలవరకు విధులకు హాజరు కాలేదని, 10 గంటల తర్వాత హాజరయినారని, అప్పటినుంచి గుంటూరు ప్రాంతంనుంచి బస్సుల ప్రయాణం ప్రారంభమయినదని తెలిసింది.

జగ్గయ్యపేటలో

జగ్గయ్యపేటలో ఆర్. టి. సి, స్టేట్ బ్యాంక్, సిబ్బంది నేడు సమ్మె చేశారు.

గుంటూరులో

గుంటూరు, మే 15 : అన్ని పొగాకు కంపెనీలలోను, స్టేట్ బ్యాంకు, జీవిత బీమా సంస్థ మొదలైనవాటికోసం సిబ్బంది రైల్వే కార్మికులకు మద్దతుగా నేడు సమ్మె చేశారు. ఎట్టబంలో దుకాణాలు అన్ని తెరిచే ఉన్నాయి. సిటీ బస్సులు, రిక్షాలు మామూలుగానే తిరుగుతున్నాయి. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు, ఆర్.టి.సి, డివిజనల్ కంట్రోలర్ శ్రీ బి.కృష్ణయ్య ఆర్.టి.సి. సిబ్బంది నాయకులతో చర్చలు జరిపి నేడు పదిగంటలనుంచి బస్సుల రాకపోకలను పునరుద్ధరించారు. 40 పెండ్లి బృందాలవారు దీనివల్ల రక్షింపబడ్డారు. (స్వ.వి.)

రైల్వే సమ్మెవల్ల జాలరుల ఇక్కట్లు

విజయవాడ,మే 15 : ప్రకాశంజిల్లా కోస్తా ప్రాంతంలో చేపలపట్టే కేంద్రాలలో కొత్తపట్నం గ్రామానికి చెందిన పల్లెపాలెం ఒడిసి, రైల్వేలలో సమ్మెమూలంగా ఇక్కడి జాలరులు ఇబ్బందులు పడుతున్నారు.

జాలరులు తాము పట్టే చేపలను మార్కెటుకు ఎగుమతి చేసి రోజుకు మూడు వాలుగు రూపాయలను సంపాదించేవారు. రైల్వే సమ్మె మూలంగా మద్రాసుకు చేపలను రవాణా చేసే సౌకర్యంలేక పోవడంతో తాము పట్టిన చేపలను ఎండబెట్టుకోవలసివస్తున్నది. రైల్వే సమ్మెమూలంగ తమ రోజువారీ ఆదాయం పోయిందని పల్లిపాలేనికి చెందిన కోటేశ్వరరావు తదితర జాలరులు అన్నారు.

—:o:—

విశాఖలో 10 మంది రైల్వే సిబ్బందికి 6 నెలలు కఠినశిక్ష

విజయవాడ, మే 15 : సమ్మెచేస్తున్న పదిమంది ఆగ్నేయ రైల్వే సిబ్బందికి ఆరు మాసాలు కటినశిక్ష విధించబడింది.

ఈ ఉద్యోగులను అటు మొన్న అరెస్టు చేశారు.

మొన్న, అటు మొన్న మరో 12 మంది సమ్మెదారులను కూడా అరెస్టుచేశారు.

రైల్వే సమ్మె ఏడవరోజున నిన్న విశాఖపట్టణంనుంచి పెట్రోలియం ఉత్పత్తులు, ఆహార ధాన్యాలువంటివరుకుల రవాణా అవిచ్ఛిన్నంగా కొనసాగింది. ప్యాసింజరు బండ్ల రాకపోకలు కూడా ఎలాంటి అంతరాయం లేకుండా జరిగాయి. హావురా—మద్రాసు నగరాలమధ్య నడిచే మెయిలు బండ్లు ఆలస్యంగా ప్రయాణం చేశాయి. స్వ.వి.

—:o:—

బెంగుళూరు, మే 15 : భారతఎలక్ట్రిక్ వారు రు. 17 కోట్లకిమ్మటు చేసే పరికరాల సరుమతికి ఆర్డర్లు పొందారు.

"సమ్మెలు సమస్యలను పరిష్కరించవు" : ముఖ్యమంత్రి హితవు

విజయవాడ, మే15: సమ్మెలు, లాకవుట్‌ల వల్ల పరిస్థితులు పాడయి, ఇబ్బందులు కలగడం తప్ప సమస్యలు పరిష్కారం కాబోవని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి సాయంకాలం యిక్కడ ప్రకటించారు.

దాదాపు 80 వేల రూపాయల ఖర్చుతో జర్నలిస్టులు నిర్మించుకొన్న ప్రెస్‌క్లబ్ భవనానికి శ్రీ వెంగళరావు ప్రారంభోత్సవం చేస్తూ పత్రికా రంగంలో విజయవాడ ప్రముఖ పాత్ర వహిస్తోందని అన్నారు. యజమానులు, కార్మికులు సామరస్య భావంతో సమస్యలను పరిష్కరించుకోవాలన్న అభిప్రాయంలో తాను ఏకీభవిస్తున్నానన్నారు. పత్రికలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అయితే యిప్పుడున్న సిబ్బంది రిట్రెంచ్‌మెంట్ జరుగకుండా చూడాలన్నది ప్రభుత్వ ఆశయమని ఆయన చెప్పారు.

రైల్వే సమ్మెను గురించి ఆయన ప్రస్తావిస్తూ కొన్ని లక్షల మంది కోర్కెలకోసం జాతి జీవితాన్ని స్తంభించే కార్యక్రమాన్ని రైల్వే పనివారు చేబట్టారని, వీరికి ప్రజల సానుభూతి పుండదని అన్నారు.

ప్రతిపక్షాలు కూడా రాజకీయ స్వార్థం కోసం దేశానికి జాతికి ద్రోహం చేస్తున్నాయన్నారు. నేటి భారత్ బంద్‌ను కూడా సామాన్య ప్రజలెవరూ పాటించలేదని, సంపాదించేవారు యింకా ఎక్కువ సంపాదించాలని సమ్మెలు చేసి ప్రభుత్వాన్ని బెదరిస్తున్నారనీ, కాని ఒక పూటకు కూడా కూలి, జీతం కోల్పోయి పనిచేసే మంది సంగతి ఏమిటని ఆయన ప్రశ్నించారు. పదిహేనుసంవత్సరాలు సమ్మెలు మాని ఉత్పత్తిపై దృష్టిని కేంద్రీకరిస్తేనే దేశం ముందుకు పోగలుతుందన్నారు. పత్రికలు వారు నిష్పక్షపాతంగా, నిర్మాణాత్మకంగా విమర్శ చేయాలని ఆయన సూచించారు.

సభకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. జి. కృష్ణ అధ్యక్షత వహించారు. కృష్ణా జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి శ్రీ మధుసూధనరాజు స్వాగతం పలికారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎ. పూర్ణచంద్రరావు స్వాగతోపన్యాసం చేశారు.

రాష్ట్ర రహదారులు, భవనాల మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు సావనీరును ఆవిష్కరించారు. విజయవాడ నగరంలో మూడు కాల్వలు పున్న వాటి పరిసరాలు కల్మషంగా పుంటాయని, అక్కడ నివసించే వారిని చేరే చోటుకు తరలించి వాటిని సుందరవనంగా చేయాలని ఆయన చెప్పారు.

విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ ఆర్థిక వ్యత్యాసాన్ని తొలగించనిదే దేశం ముందుకు పోదని, ప్రజలను చైతన్యవంతం చేస్తే తప్ప ఈ లక్ష్యాన్ని సాధించలేమని అన్నారు.

శ్రీ బి. నాగేశ్వరరావు కూడా మాట్లాడిన పిదప శ్రీ వి. కె. ఎం. తిలక్ వందన సమర్పణ చేశారు. కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ కూడా వేదికను అలంకరించారు.

—:o:—

విజయవాడలో ప్రదర్శనలు

విజయవాడ, మే 15 :

విజయవాడ, బడింగ్‌హాంపేట పోస్టాఫీసు వద్ద నేటి ఉదయం 100 మంది ప్రదర్శనలు జరిపారు. ఉత్తరాలు ఒట్టాడా చేయకుండా పోస్టుమన్‌లను అటకాయించారు. పోలీసులు వచ్చి ప్రదర్శకులను చెదరగొట్టిన తరువాత పోస్టుమన్‌లు తమ విధి నిర్వహణను కొనసాగించగలిగారు.

విజయవాడలో బంద్ ప్రభావం ఏమీ లేదు. ఆర్.టి.సి. బస్సులు నడవకుండా చేయడానికి ప్రయత్నించిన 200 మంది ఆర్. టి.సి. కార్మికులను పోలీసులు ఈ ఉదయం విజయవాడలో అరెస్ట్ చేశారు. పట్టణంలో సిటీ బస్సులు, రిక్షాలు, ఆటోలు మామూలుగానే తిరుగుతున్నాయి. దుకాణాలు, వ్యాపార సంస్థలు తెరచి ఉన్నాయి.

రైల్వేసమ్మెకు మద్దతుగా దేశంలో పాక్షికబంద్

న్యూఢిల్లీ, మే 15: భారత్ బంద్—రైల్వే సమ్మెకు మద్దతుగా ప్రతిపక్షాలు, అన్ని కేంద్ర కార్మిక సంఘాలు—ఐ. ఎన్. టి. యు. సీ. మినహా—ఆలిఏ దేశ వ్యాపితంగా సమ్మెకు ఇచ్చిన పిలుపు నేడు పాక్షికంగా అమలు జరిగింది.

నగరాలలో ముఖ్యంగా గవర్నమెంటు ఆఫీసులు, జీవితబీమా సంస్థ కార్యాలయాలు, జాతీయబ్యాంకులు, రవాణా ఆఫీసులు, పారిశ్రామిక సంస్థలు, ఫ్యాక్టరీలు, మోటారు రవాణాలు సిబ్బంది గైర్హాజరు అధికంగా వున్నందున పనిచేయలేదు కాని మిగిలిన పౌర జీవితం యథాతథంగా సాగిపోయింది.

బొంబాయి శివార్లలోని పార్లేలోను, దక్షిణ ఢిల్లీలోను రాళ్లురువ్వుతున్నవారిని చెల్లాచెదురు చేయడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగ చేయడం మినహా దేశం మొత్తంమీద ఎక్కడా అహింసనీయ సంఘటనలు జరగలేదు.

ఢిల్లీలో

న్యూఢిల్లీ, మే 15 : "భారత్ బంద్" పిలుపు ప్రభావం దేశ రాజధాని అయిన ఢిల్లీలో పాక్షికంగా కనిపించింది. ఒన్నులు వాణిజ్య కేంద్రాలు, బ్యాంకులు, ఎల్. ఐ. సి. హోటళ్లు మాత్రమే మూతపడ్డాయి. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ సిబ్బంది పెద్దమంది బంద్‌లో పాల్గొనడంతో నగరంలో ప్రజా జీవితానికి పెద్ద దెబ్బ తగిలింది.

కేంద్రప్రభుత్వము, పురపాలక సంస్థ వివిధ కార్యాలయాలలో పనిచేసే వేలకొలది మంది ఉద్యోగులు సకాలంలో ఆఫీసులకు హాజరు కాలేకపోయారు. పెక్కుమంది సైకిళ్లమీద, కాలినడకను, ఆలస్యంగా ఆఫీసులకు చేరుకున్నారు.

పోలీసు బందోబస్తు కట్టుదిట్టంగా జరిగింది.

కానూట్ సర్కస్ వగైరా ప్రాంతాలలో కొన్ని వాణిజ్య సంస్థలు పనిచేశాయి. పాఠశాలలు చేసని సెలవులకు మూతపడ్డాయి. యూనివర్శిటీ పరీక్షలు వాయిదా వేశారు. పాలెం విమానాశ్రయంలో విమానాలరాకపోకలు మామూలుగా జరిగాయి.

కలకత్తాలో

కలకత్తా, మే 15 : కలకత్తా నగరంలో ట్రాములు, బస్సులు తక్కువ సంఖ్యలో తిరిగాయి. మార్కెట్లు దుకాణాలు కొన్ని తెరిచి ఉన్నాయి. విమానాల రాకపోకలు మామూలుగా జరిగాయి.

గౌహతిలో

గౌహతి, మే 15 : అస్సాంలో ప్రజా జీవితం మామూలుగా జరిగింది. బస్సులు తిరిగాయి. బజార్లు దుకాణాలు పనిచేశాయి. విద్యాలయాలకు హాజరుకాలేదు. పత్రికల వారు కూడా సమ్మె చేశారు.

బొంబాయిలో

బొంబాయి, మే 15 : బొంబాయినగరంలోని 60 లక్షల మంది ఎనిమిది రోజులుగా రకరకాల సమ్మెలు కారణంగా నేటి బంద్‌లో విశ్రాంతి పొందినట్లు అయింది. పోలీసు కార్లు, ఒకటి రెండు ప్రయివేటు కారులు, పాల వ్యానులు, అంబులెన్సులు మినహా రోడ్డుమీద మోటారు వాహనాల రాకపోకలు లేవు. బి. ఎస్. టి. బస్సులు, టాక్సీలు ఒక్కటి కూడా లేవు. ఉద్యోగులు రవాణా సదుపాయాలు లేక ఆఫీసులకు హాజరుకాలేకపోయారు. మిల్లులు చాలా పనిచేయలేదు. కొన్ని కొంతమందితో పని చేశాయని అంటున్నారు. వర్తక వ్యాపార సంస్థలు చాలా భాగం పనిచేయలేదు. పని చేసినవారిలో హాజరు తక్కువగా ఉంది.

మద్రాసులో

మద్రాసు, మే 15 : గవర్నమెంటు రవాణాల కార్మికులు, బ్యాంకు ఉద్యోగులు, పారిశ్రామిక కార్మికులు ఆఫీసులకు హాజరుకాలేదు. హార్బరులో పాక్షికంగా సమ్మె జరిగింది. కేంద్రప్రభుత్వ పారిశ్రామిక సంస్థలలో పూర్తి సమ్మె జరిగింది. మిల్లులు కూడా పాక్షికంగా పనిచేశాయి. కొన్ని వార్తాపత్రికలు సెలవు ప్రకటించినట్లు చెప్పబడుతూ ఉంది.

అహమ్మదాబాద్‌లో

అహ్మదాబాద్‌లో భారత్ బంద్ లంతగా పాటింపు జరగలేదు. అన్ని మార్కెట్లు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, హోటళ్లు, జవుళి మిల్లులు, ఫ్యాక్టరీలు మామూలుగా పనిచేశాయి. మునిసిపల్ బస్సులు, ఆటో రిక్షాలు కూడా పనిచేశాయి. పట్టణంలోని ఎనిమిది దినపత్రికలు వెలువడలేదు. నాన్—జర్నలిస్టు సిబ్బంది, జర్నలిస్టులతో కొందరు బంద్‌లో పాల్గొన్నారు.

బెంగుళూరులో

బెంగుళూరు, మే 15 : కర్నాటకలో "బంద్" పాక్షికంగా జరిగింది. పోలీసు పత్తర్యులను ధిక్కరించి కార్మికులు ఊరేగింపులు జరిపి రైల్వే కార్మికులకు మద్దతు ప్రకటిస్తూ నినాదాలు చేశారు. బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌లు పనిచేయలేదు. కేంద్ర పారిశ్రామిక సంస్థలు కొంతవరకు పనిచేశాయి.

హుబ్లి—ధార్వార్‌లో గత రాత్రి నుంచి బంద్ ప్రారంభమయింది.

కేరళలో

కోజికోడ్ నుంచి వచ్చిన వార్తల ప్రకారం మలబార్ ప్రాంతంలో సమ్మె పాక్షికంగా జరిగినట్లు తెలుస్తున్నది. స్థానిక దినపత్రికలు నాలుగు నేడు వెలువడలేదు. కొచ్చిన్—అల్వేలలో బ్యాంకులు పనిచేయలేదు. తిరువేంద్రంలో కూడా బంద్ పాక్షికమని, వర్తక వాణిజ్య సంస్థలు పనిచేశాయని వార్తలు వచ్చాయి.

నాగపూర్‌లో

నగరంలోని రెండు జవుళి మిల్లులు, యితర వాణిజ్య సంస్థలు మామూలుగా పని చేస్తున్నది. జాతీయం చేసిన బ్యాంకులు, భీమా సంస్థలు మూతపడ్డాయి. బస్సులన్నీ రాళ్లు రువ్విన సంఘటనలు కానవచ్చాయి.

ఇండోర్‌లో

బ్యాంకులు, భీమా సంస్థలు పూర్తిగా బంద్‌లో పాల్గొన్నాయి. కొన్ని సిటీబస్సులు, ఆటో రిక్షాలు, టెంపోలు తిరిగాయి. జవుళి మిల్లులకు హాజరు మామూలుగా ఉంది.

పాట్నాలో

బంద్ ప్రభావం నగరంలో అంతగా లేదు. మార్కెట్లు, దుకాణాలు, హోటళ్లు పనిచేశాయి. సైకిల్ రిక్షాలు, ఆటోలు, బస్సులు మామూలుగా తిరిగాయి. గవర్నమెంటు ఆఫీసులు పగైరాలు మామూలుగా పనిచేశాయి.

బొంబాయి పత్రికలు బంద్

బొంబాయి, మే 15 : బొంబాయినగరంలో వార్తాపత్రికల కార్యాలయాలు నేడు పనిచేయలేదు. ఫలితంగా నేటి సాయంకాలంకాని, రేపు ఉదయంగాని పత్రికలు ఉండవు. నేటి ఉదయం పత్రికలు మామూలుగా వచ్చాయి. కాని అంగళ్లలో వాని అమ్మకం జరుగలేదు. చందాదార్లకు బట్వాడాలు జరిగాయి.

"ఆయన కిరసనాయిలు క్యూలో నుతచున్నారు, నిన్నరోజులకి తిరిగివస్తారో మరి...!"

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 15 : విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 101.4 డిగ్రీలు. (ఫారన్‌హీట్).

న

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. నవమి: 1974 వ సం. మే 16 గురువారం గురు: బ. నవమి: ఉ. 5.44, శతభిష: ఉ. 7.10, వర్జ్యం: ప. 2.00 మొదలు 3.43 వరకు.

1974 వ సం. మే 17 శుక్రవారం శుక్ర: బ. దశమి: ఉ. 6.49, పూర్వాభాద్ర: ప. 8.50, వర్జ్యం: సా. 6.50 మొదలు 8.30 వరకు.

వలేంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములు కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. నవమి: గురువారం

చైనా ధోరణి

—:o:—

చైనా ఉపప్రధాని టెంగ్, పాకిస్తాన్ ప్రధాని భుట్టో పీకింగ్ విందులో చేసిన భారత వ్యతిరేక ప్రసంగాలు ఉపఖండంలో కొత్త వాతావరణం సృష్టికి తోడ్పడగల వన్న భావం చాలామందికి కలుగుతూ వుంది. ఉపఖండంలో శాంతి వాతావరణం ఏర్పడడానికి భారత్—బంగ్లా—పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందాన్ని చైనా హర్షిస్తున్నప్పటికీ, ఇందులో సోవియట్ యూనియన్ ప్రభావం పెరుగుదలవున్నట్టు చైనా వూహించుకుంటున్నదనీ అనుమానం పెక్కుమందికి వుంది. ఆ కారణాన ఉపఖండంలో చైనా విధానాలు మారుతున్నట్టు కనిపిస్తున్నాయి. ఇందుకు పాకిస్తాన్‌తో తనకు గల స్నేహ సంబంధాలను చైనా ఇంకా వినియోగించుకొనదలుస్తున్న సూచనలు బయటపడుతున్నాయి. పాక్—బంగ్లాలు పన్ని హితం కావడాన్ని హర్షిస్తున్న చైనా భారత్—పాకిస్తాన్‌లు దగ్గర కావడాన్ని ద్వేషిస్తున్నది. ఇది పరోక్షంగా సోవియట్ యూనియన్ పలుకుబడి పెరుగుదల కింద జమ కడుతున్నది. "స్వయం నిర్ణయాధికారం" కోసం పోరాడుతున్న కాశ్మీర్ ప్రజలను చైనా సమర్థిస్తున్నదని పాకిస్తాన్‌కు పాత చరిత్రను గుర్తు చేస్తున్నది. కాని ఈ స్వయంనిర్ణయాధికారాన్ని పాకిస్తాన్‌లోని వాయువ్య సరిహద్దు రాష్ట్ర ప్రజలు ఫక్తూన్‌లు కూడా కోరుతున్నట్టు వారిని సమర్థిస్తున్న ఆఫ్గనిస్తాన్ గట్టిగా పాకిస్తాన్‌కు గుర్తు చేస్తున్నది. కిందటి వారం టెహరాన్‌లో ఆఫ్గన్ ఉపవిదేశాంగ మంత్రి వహీద్‌అబ్దుల్లా మాట్లాడుతూ బంగ్లాదేశ్ సమస్య భుట్టోకు గుణపాఠం నేర్పింది కనక ఫక్తూనిస్తాన్ సమస్యను శాంతియుతంగా ఆయన పరిష్కారం చేయక తప్పదన్నారు. ఆఫ్గన్—పాక్‌ల మధ్య పున్న ఈ వివాదంలో ఇదివరలో ఇరాన్ మధ్యవర్తిత్వం వహించి రెండు దేశాలకు దౌత్య సంబంధాలను మెరుగుపరచింది. ఇప్పుడు ఆ బాధ్యతను స్వీకరించడానికి ఇరాన్ సిద్ధపడుతున్న సూచనలు లేవు. పైగా భారత్—ఇరాన్‌ల మధ్య స్నేహ సంబంధాలు మెరుగుపడ్డాయి. ఈ కారణాన కూడా శ్రీ భుట్టో ఇప్పుడు మెలుకువతో వ్యవహరించవలసిన అవసరం వుందని, చైనా ప్రోద్బలంతో గతంలో వలె వ్యవహరించడానికి అవకాశాలు తక్కువని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. సిమ్లా ఒప్పందం ప్రకారం ద్వైపాక్షిక చర్చలకు సిద్ధపడక తప్పదని చెబుతున్నారు. దీనికి తగ్గట్టుగానే భారత్—పాకిస్తాన్‌ల మధ్య వార్తా—ప్రయాణ సౌకర్యాల పునరుద్ధరణ కోసం చర్చలు త్వరలో జరగాలని పాకిస్తాన్ కోరుతూ వుండడం గమనార్హం.

పెక్కు విషయాలపై వివరణలకు ప్రతిపక్ష సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 15 : గోధుమలు, వస్తు ధరలు, అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాలు, సరిహద్దు వివాదాలు మొదలైన పెక్కు విషయాలపై ప్రభుత్వం ప్రకటనలు చేయాలని రాజ్యసభలోని ప్రతిపక్ష సభ్యులు రాజ్యసభ సమావేశం ఆఖరి రోజున—కోరారు.

శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి (జనసంఘ) మాట్లాడుతూ, యు. పి., పంజాబ్ మండీలకు కొత్త గోధుమరావడం లేదనీ, గోధుమ సేకరణ, రైలుకు సరియైన రవాణా చెల్లింపుగురించి వ్యవసాయ మంత్రి సభకు వివరించాలనీ కోరారు. వనస్పతిపై కంట్రోలును లొంగించవచ్చునని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలపై శ్రీ జె. పి. మధుర్ (జ.సం.) ఆందోళన వ్యక్తం చేశారు.

నర్మదానదీ జలాల వివాదంపై నిర్మయాన్ని జాప్యం చేస్తూ పోవడం దేశ ప్రజల పట్ల అసహనమేనని మరో జనసంఘ సభ్యుడు శ్రీ బి. ఎన్. సెఖ్వాల్ అన్నారు.

వివాదాస్పద ప్రాంతాలపై ఏర్పడిన ఉద్రిక్తత కారణంగా హర్యానా, యు. పి. ప్రభుత్వాలు తమ తమ సరిహద్దులో సాయుధ పోలీసులను కాపలా పెట్టారనీ, ఈ తీవ్రవిషయాన్ని కేంద్రం వెంటనే పరిష్కరించాలనీ శ్రీ సుబ్రహ్మణ్యస్వామి (జ.సం.) చెప్పారు.

భారత చలనచిత్రాల ఎగుమతి సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎ. ఎం. తారిక్ రాజినామాకు దారితీసిన పరిస్థితులను విమర్శించాలని మార్క్సిస్ట్ సభ్యుడు శ్రీ నిరేన్‌ఘోష్ కోరారు.

డాక్టర్ రాయ్ హరిహర్‌సింగ్ (జ.సం.) బీహార్‌లో మహమ్మదీయుల్ల 10 వేల మంది మరణించిన సంఘటనను ప్రస్తావించి, మహమ్మదీ నిర్మూలన కార్యక్రమాన్ని ఉధృతం చేయాలని కోరారు.

—:o:—

వెండి ధర

తే 15

హైదరాబాదు మార్కెట్

వెండి 1 కిలో రు. 1240—00
" 10 గ్రాములు రు. 13—00

కత్తిపూడిలో అగ్నిప్రమాదం

కాకినాడ, మే 15 : అత్తిపాడు తాలూకా కత్తిపూడి గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి 8 పెంకుటిళ్లు సహా 153 గృహాలు పరుగుమాన్‌పీలు అయినాయి. రెండు మేకలు, రెండు దూడలు చచ్చిపోయాయి. 240 కుటుంబాలవారు నిరాశ్రయులయినారు. 166050 రూపాయల ఆస్తినష్టం జరిగింది. అగ్ని బాధితులకు జిల్లా కలెక్టరు 22800 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పెద్దాపురం డివిజనల్ రెవిన్యూ అధికారి, తహసీల్దారు కత్తిపూడివెళ్లి సహాయ కార్యక్రమాలను నిర్వహించారు. అగ్ని బాధితులకు రెండుంగోజులపాటు ఉచిత భోజన సౌకర్యాలు కల్పించారు.

కాకినాడ రేవులో ఎగుమతి

1974 ఏప్రిల్ నెలలో కాకినాడ రేవు నుంచి 28063908 రూపాయల విలువయిన పొగాకు, ఇనుపఖనిజం మొదలయిన 20805 మెట్రిక్ టన్నులవరకు ఎగుమతి అయింది. కాగా రు 18 13435 ల విలువయిన 7123 టన్నుల రాతి భాస్వరం దిగుమతి అయింది. రేవు అధికారి శ్రీ సత్యానందం ఈ విషయాలను తెలియజేశారు.

గోదావరి వాణిజ్య మండలి

గోదావరి వాణిజ్య మండలి సర్వసభ్య సమావేశం తేదీ 12 న కాకినాడలో జరిగింది. శ్రీ బి. వి. నారాయణరావు అధ్యక్షుడుగాను శ్రీ సిహెచ్.వి. శ్రీరాములు ఉపాధ్యక్షుడుగాను, శ్రీ పై. గోపాలకృష్ణ, శ్రీ ఆర్. రంగారావు సంయుక్త కార్యదర్శులుగాను ఎన్నికయినారు.

శివ బాలయోగేశ్వరీదేవి

తుని తాలూకా శృంగవృక్షంలో శ్రీ శివ బాలయోగేశ్వరీదేవి 12 సంవత్సరాల తపస్సు లోపు 19 వ తేదీలో ముగుస్తుంది. ఆ రోజున లోపు ఆశ్రమంనుంచి బయటకువచ్చి భక్తులకు దర్శనమిస్తుంది. 1948లో జన్మించిన శివబాల యోగేశ్వరీదేవి తన 14 వ ఏట తపస్సును ప్రారంభించారు. స్వ.వి.

షరతులు లేకుండా రైల్వే సిబ్బందితో చర్చకు మంత్రి మిశ్రా విముఖత: నిరసనగా రాజ్యసభలో ప్రతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ, మే 15 : షరతులు లేకుండా రైల్వే సిబ్బందితో సంప్రదింపులకు రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాను బస్తీనందుకు దానికి చేసిన ప్రయత్నం విఫలం కావడంతో పి. ఎం. కె, సంస్థాకాంగ్రెసు మినహా అన్ని ప్రతిపక్షాల సభ్యులు నిన్న రాజ్యసభ నుంచి గోలగా వాకౌట్ చేశారు.

సంప్రదింపుల ద్వారా పరిష్కారానికి రైల్వేలలో మామూలు పరిస్థితి నెలకొల్పడం జరగాలని శ్రీ మిశ్రా అన్నప్పుడు కాంగ్రెసుసభ్యులు హర్షధ్వనాలు చేశారు. మూడు సూత్రాల పథకాన్ని, ముందుగా షరతులు లేని సంప్రదింపులు అన్న ఏకసూత్ర పథకం చెయ్యాలన్న ప్రతిపక్షం కోర్కెను ఆయన తిరస్కరించారు.

నేడు భారత్ బంద్ జరపాలని పిలుపిచ్చిన వారు నిజంగా సంప్రదింపుల ద్వారా పరిష్కారాన్ని కోరుతున్నారా అని రైల్వేమంత్రి ప్రశ్నించారు.

సమ్మె నోటీసు ఉనుంహరించి మామూలు పరిస్థితి నెలకొనడానికి తోడ్పడవలసిందిగా రైల్వే పనివారి నాయకులకు శ్రీ మిశ్రా విజ్ఞప్తి చేశారు. సంప్రతింపుల ద్వారా పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధమేనన్నారు.

రైల్వే పనివారు మన సోదరులేనని, వస్తున్న వారి యిబ్బందులు పరిశీలించడం జరుగుతుందని శ్రీ మిశ్రా అన్నారు.సమ్మె ముందు సంప్రతింపులలో అంగీకారం కుదిరిన ఆరు అంశాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. రిటయిరయిన వారివి నియమించటంలోను, సమ్మె కాలంలో బాగా పని చేసిన వారికి యింక్రిమెంటులు యివ్వడంలోను ప్రమోషనులు యివ్వడంలోను అక్కడికక్కడ నిర్ణయం తీసుకోవలసిందిగా అధికారులకు ఉత్తర్వులు యిచ్చారని సభవారికి శ్రీ మిశ్రా వివరించారు.

రైల్వేమంత్రి ప్రకటన చేయాలనిప్రతిపక్షాలు పట్టుపట్టాయి. సమ్మె ప్రారంభమైన ఏడవరోజున నిన్న పరిస్థితి మొత్తం మీద చాల సంతృప్తికరంగా ఉందని శ్రీ మిశ్రా తమ ప్రకటనలో పేర్కొన్నారు. అధికార పార్టీ సభ్యులు హర్షం వ్యక్త పరచారు. (ప్రతిపక్షాలవారు కొందరు విమర్శించారు.

కార్యాచరణ సంఘం ప్రతిపాదనకు శ్రీ మిశ్రా తన సమాధానంలో ఏమీ చెప్పనందున ప్రతిపక్ష సభ్యులు నిరసనగా వెళ్లి పోయారు. సంప్రతింపుల ద్వారా పరిష్కారం కుదర్చాలంటే ముందు రైల్వేలలో మామూలు పరిస్థితి ఏర్పడాలని శ్రీ మిశ్రా అన్నారు.

మంత్రి సమాధానంలో సమ్మె పరిస్థితి వివరించడానికి ఉద్యమించినప్పుడు వాస్తవాలను చెప్పుతారా అన్న భావాన్ని శ్రీ గుప్తా, కొందరు సభ్యులు వ్యక్తపరచారు.

సంప్రతింపులు తిరిగి సాగించడానికి తగిన వాతావరణం కార్యాచరణ సంఘం సభ్యులు ఇష్టపడిన ప్రభుత్వం అలెస్టు చేసింది. వారం రోజులుగా సాగుతున్న రైల్వే పనివారిసమ్మె విరమించే అవకాశం తగ్గిపోట్టు కన్పిస్తుంది. కార్యాచరణ సంఘం సభ్యులు సగం మందికైనా నిర్బంధంలో ఉన్నారు.

కార్యాచరణ సంఘం సభ్యులు శ్రీమతి పార్వతీకృష్ణన్, శ్రీ శ్రీకృష్ణ నేడు ఢిల్లీలో అరెస్టు అయినా చర్చలకు అవకాశాన్ని కార్యాచరణ సంఘం లేకుండా చేయలేదు.

ముఖాముఖి ఎదుర్కొంటున్న పరిస్థితిని కొనసాగించడమా చర్చలు తిరిగి సాగించడమా అన్నది ప్రధానిపై ఉందని కార్యాచరణ సంఘం వారి ప్రకటనలో పేర్కొన్నారు.

13 మంది సభ్యులతో పూర్తిగా చర్చ జరుపాలని పట్టుపట్టవద్దని కార్యాచరణ సంఘంను శ్రీ డాంగే నిన్న కోరినతరువాత ఎ. ఐ. టి. యు. సి. ప్రతినిధుల యిద్దరి అరెస్టు నిన్న జరిపింది.

పూర్తి సభ్యులు గల సంఘం సంప్రతింపులు జరుపాలని శ్రీ సమర్‌ముఖర్జీ (మా. కం) నేటి సాయంత్రం పత్రికా విలేకరులతో చెప్పారు. ఈయన రైల్వేపనివారి ఆందోళనకు సంబంధించిన జాతీయ సమస్యల సంఘం సభ్యులు. సంఘ సభ్యులలో ఏడుగురు నిర్బంధంలో ఉన్నారు.

సంఘ సభ్యులు శ్రీయుతులు జార్జి ఫెర్నాండెజు, జ. పి. దౌత్, బి. బి. వశిష్ఠ (ఎ. ఐ. ఆర్. ఎస్) ఎస్. కె. థర్, హెచ్. ఎన్. చౌదురి (అఖిలభారత లోకో రన్నింగు సిబ్బంది సంఘం) లోగడనే అరెస్టు అయారు.

ఎలాంటి ముందు షరతులు లేకుండా చర్చలు ప్రారంభించడానికి ప్రభుత్వం తిరస్కరించింది. రాజ్యసభలో రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా చేసిన ప్రకటనలో యీ విషయం తేలింది. సిస్టిటేలో రాజ్యసభ పర్యవసాన సమావేశాలు ఆఖరు.

సంప్రతింపులకు వాతావరణం చెడకొల్పబడ్డదానికై చర్చలు జరుపాలన్న ప్రతిపక్షాల కోర్కెను శ్రీ మిశ్రా తిరస్కరించారు. పి. ఎం. కె. సంస్థాకాంగ్రెసు మినహా ప్రతిపక్షాల వారందరు నిరసనగా బయటకు వెళ్లారు.

రైల్వే పనివారు, ప్రభుత్వం తమ తమ వాదాలను గట్టిగా అంటిపెట్టుకుని ఉన్నాయి.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ ఢిల్లీ వెళ్లి పరిష్కార సాధనలో రాష్ట్రపతికి తోడ్పడాలని శ్రీ మధులిమాయే శ్రీ ఎన్. జి. గోరే విజ్ఞప్తి చేశారు.

విందు సందర్భంగా ప్రధానిని కలసినప్పుడు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సమ్మె పరిస్థితిని ప్రస్తావించలేదని ఢిల్లీలోని అధికారులు చెప్పారు.

ఉభయ నాయకులు నిన్న సమ్మె పరిస్థితి చర్చించారు.

రైల్వేలోని అన్ని జోనులలోను పరిస్థితి చాలా సంతృప్తికరంగా ఉన్నదనిన సమ్మె నాయకులతో సంప్రతింపులు జరుపడంలో అర్థంలేదని ప్రభుత్వం భావిస్తున్నట్టు అధికార వర్గాల వారు చెపుతున్నారు. అన్ని జోనులలో పరిస్థితి చాలా సంతృప్తికరంగా ఉందని రాజ్యసభలో నేడు శ్రీ మిశ్రా చెప్పారు.

రైల్వే ఉద్యోగుల సమ్మె ప్రారంభమైన నేటికి ఏడు రోజులయింది. ఈ సమ్మెకు సంబంధించిన తాజా పరిస్థితిపై శ్రీ మిశ్రా ప్రకటన చేస్తూ దక్షిణ, దక్షిణమధ్య రైల్వేలలో పరిస్థితి ఇంచుమించు మామూలుగా ఉన్నదనీ, గూడూరువద్ద గూడ్సును స్వేచ్ఛగా మార్చిడి చేసికొంటున్నారనీ చెప్పారు. మద్రాసు నుంచి ఆహార ధాన్యాలు, పెట్రోలియం ఉత్పత్తుల రవాణా మామూలుగానే సాగుతోందన్నారు.

రైలు ప్రమాదంలో 9 మంది దుర్మరణం

బొంబాయి, మే 15: మొన్న సాయంత్రం బొంబాయికి 94 కిలో మీటర్ల దూరంలో సెంట్రల్ రైల్వేలోని కర్జాట్ వద్ద ఒక గూడ్సు రైలుకు సంభవించిన ప్రమాదంలో ఆయుధుగురు పోలీసులు సహా 9 మంది మరణించారని ఇంకా ఎక్కువ మంది కూడా మరణించి వుండవచ్చునని నిన్న అధికారికంగా ప్రకటించబడింది.

ఈ ప్రమాదంలో గూడ్సు రైలుకు చెందిన బ్రేక్‌వాన్ ధ్వంసమయింది, మరి కొన్ని మృత దేహాలు శిథిలాల అడుగున పడి వుండవచ్చునని అనుమానించబడుతున్నదని అధికారులు చెప్పారు.

మరణించిన వారిలో రైలు డ్రయివరు సహా ముగ్గురు రైల్వే ఉద్యోగులు, ఆయుధుగురు పోలీసులు వున్నారు. మరొక వ్యక్తి గుర్తించవలసి వుంది.

15 మంది గాయపడ్డారు. వీరికి ముగ్గురికి తీవ్రంగా గాయాలయినాయి.

గూడ్సు రైలు ఇంజను బ్రేక్ అకస్మాత్తుగా దెబ్బ తిన్నందున ఈ ప్రమాదం సంభవించినట్లు సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ బి. డి. మెహ్రా చెప్పారు.

ఈ ప్రమాదం వల్ల బొంబాయి—పూనా సెక్షన్‌లో గూడ్సు రైళ్లు రాకపోకలకు అంతరాయం కలిగిందని, మే 16 నాటికి ఈ రైలు మార్గం లో రాకపోకలకు వీలు కాగలదని భావిస్తున్నామని శ్రీ మెహ్రా చెప్పారు.

పూనానుంచి గంటకు 60 కిలోమీటర్ల వేగంతో వస్తున్న ఒక గూడ్సు రైలుకు చెందిన రెండు ఎలక్ట్రిక్ లోకోమోటివ్ ఇంజన్లను కర్జాత ప్రాంతంలో ఆపలేక పోయినందున, స్టేషన్ యార్డ్‌నుంచి వస్తున్న మరొక గూడ్సు రైలుకు ఢీకొనడం జరిగింది.

ఈ ప్రమాదంలో రెండు ఇంజన్లు తిరగబడి పోయాయి. బ్రేక్‌వాన్ ధ్వంసమయింది. వస్తువులతో నిండివున్న 20 వ్యాగన్లు తిరగబడిపోయాయి.

చనిపోయిన డ్రయివరు కుటుంబానికి 25 వేల రూపాయలు మంజూరు చేశారు.

ప్రమాదంలో మరణించిన పోలీసుల కుటుంబాలకు 10 వేల రూపాయలు చొప్పున మహారాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. గాయపడిన పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌కు 5 వేల మరి అయిదుగురు పోలీసులకు రెండేసి వేల రూపాయల చొప్పున ఇస్తున్నారు.

అత్యవసర సర్వీసుగా ఢిల్లీ రవాణా సంస్థ

న్యూఢిల్లీ, మే 15 : నేడు జరుపబడ్డ ఢిల్లీ బంద్ దృష్ట్యా ఢిల్లీ రవాణా సంస్థను అత్యవసర సర్వీసుగా చేశారు. ఎ. ఐ. టి.యు. సి., భారతీయ మజ్దూర్‌సంఘం బంద్‌ను బలపరుస్తున్నాయి.

మద్రాసు, మే 15 : హరిజనుల పట్ల తనకు ఆపేక్షగలదని తన కోడలు హరిజన్ అని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి చెప్పారు.

రాజ్యసభ మాజీసభ్యుడు శ్రీ జి. ఎ. అప్పన్‌సమ్మాదసభలో శ్రీ కరుణానిధి ప్రసంగించారు. హరిజనుల సమస్యపై శ్రీ అప్పన్ యిటీవల ఢిల్లీలో నిరాహారదీక్ష జరిపారు. హరిజన ఉద్ధరణ కార్యక్రమంలో డి. ఎం. కె. వెనుకంజవేయదన్నారు.

తోరణాలు

ఊపిరి పీల్చుకోనివ్వండి

ఆర్యా! మన రోడ్డు రవాణా సంస్థ బస్సులలో ప్రయాణీకులు క్రిక్కిరిసి పయనించు చున్నారు. వేసవి అగుబాటేతను బస్సులయొక్క కిటికీలు సగమునకునొక్కువగనే మూయబడి, కొద్దిగా మాత్రమే తెరచి వుంచుటకు వీలుగా అద్దాల కిటికీలు పురుడుటచే బస్సులోని ప్రయాణికులకు గాలి తగులక బస్సు కదులు సమయపుడు పుక్కిరి బిక్కిరియై బట్టలు పూర్తిగా తడిసి గాలిపీల్చుకోవడం నిమిత్తం క్రిందకు దిగి పోవలసిన పరిస్థితి గూడా ఏర్పడు చున్నది. బస్సు ప్రయాణంలు చున్నపూగూడా మధ్యనున్న ప్రయాణికులకు గాలి తగులు విధముగా కిటికీలు విప్పనిగా యున్నవి.

కావున ప్రజాశ్రేయస్సు దృష్ట్యా రోడ్డు రవాణా సంస్థ అధికారులు బస్సులయొక్క కిటికీలు పూర్తిగా తెరువబడే విధంగా తక్షణం మార్పు చేయించి, తమ ప్రయాణికులను పూపిరి పీల్చుకో నిస్తవలసినదిగా కోరు చున్నాము.

వై. సత్యసాయి, 2వ ఇంటరు, కైకరం, ఏలూరు తాలూకా,

వ్యాఖ్య నరికాదు

ఆర్యా! ఇటీవల రాష్ట్ర శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ విజయము, సమైక్యత, ఆరు సూత్రాల పథకం, యొక్క విజయమునా ముఖ్య మంత్రి శ్రీ వెంగళరావు చేసిన వ్యాఖ్య సమంజసము కాదు. ఉపఎన్నికలు రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు దీర్పుగా నిలువవు. ఉ: దా :— తెలంగాణా పుద్యమం తరువాత రాష్ట్ర శాసనసభకు సిద్ధిపేట, కైరతాబాద్‌ల నుండి జరిగిన ఎన్నికలలో 1971 లో కే సభకు జరిగిన ఎన్నికలలో తెలంగాణా నుండి 14 స్థానాలకు, 10 స్థానాలను ప్రత్యేక రాష్ట్ర వాదులు పొందారు. అప్పుడు అది ప్రజాభిప్రాయము. కాదా? అప్పుడే ఎందుకు రాష్ట్ర విభజన చేయలేదు.? ప్రత్యేక రాష్ట్ర సమస్యను ముఖ్యమంత్రి రెడ్డి రెండుం ద్వారా తెల్పుకోవచ్చు. అంతే కాని ఉప ఎన్నికల ద్వారాకాదు. ఏమైనా రాష్ట్ర విభజన జరిగి తీరుతుంది.

జై ఆంధ్ర !!! యస్. రామకృష్ణారావు, 3—44, శర్మానివాస్, రెడ్డి రోడ్డు, అనంతపురం.

మాడూరి సమస్య

(10వ్రా. తుబహుమతిపొందినలేఖ)

తపాలా సమస్య

మా వూరి తపాలా ఆఫీసును ఆలస్యంగా తెరుస్తారు. రిజిస్ట్రేషన్, మనీఆర్డరుల పని కూడా ఆలస్యంగా మొదలవుతుంది. శ్రీ నాసర్, పోచమ్మవాడ, జగిత్యాల, 50532.

విజయవాడ డివిజన్‌లో 75 శాతం హాజరు

విజయవాడ, మే 15 : దక్షిణ మధ్యరైల్వేలోని విజయవాడ డివిజనులో సుమారుగా 75 శాతం ఉంటుంది డివిజన్ అధికారులు యిక్కడ పేర్కొన్నారు.

డివిజనులోని 24400 మంది సిబ్బందిలో 18318 మంది నిన్న హాజరయినారని డివిజన్ సూపరింటెండెంటు శ్రీ టి. వి. శివనాథ్ చెప్పారు.

పనివారిని యింటివద్దనుండి తీసుకురావడానికి బస్సులు వెళ్లడానికి ప్రత్యేక జీపులు ఏర్పాటు చేశారన్నారు.

ఈ డివిజన్‌లో నిన్న ఆయుధుగురు సహా పని వారిని అరెస్టు చేశారు. ఇంతవరకు మొత్తం 32 మందిని అరెస్టు చేశారు. నిన్న అరెస్టు అయిన వారిద్దరికి థర్డ్ అడిషనల్ అడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ శిక్ష చెప్పారు.

రాజ్యాంగం 33 వ సవరణ బిల్లు: రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 15 : శాసనసభ్యులచేత బలవంతంగా రాజినామాలు ఇప్పించే దోరణిని నిరోధించేందుకు ప్రతిపాదించబడినరాజ్యాంగం (33వ) సవరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించాయి.

ఇక బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపుతారు.

లోక్‌సభ ఇదివరకే ఆమోదించిన ఈ బిల్లు 156—2 వోట్ల తేడాతో రాజ్యసభ నిన్న ఆమోదించింది.

పార్లమెంటు లేదా శాసన సభ్యుల చేత బలవంతంగా రాజీనామా చేయించే దోరణిని నిరోధించడానికి తెచ్చిన ఈ బిల్లు అలాంటి రాజీనామాలు ఎంతవరకు నిజమైనవో దర్యాప్తు జరిపేందుకు సభాధ్యక్షులకు అధికారం ఇస్తుంది.

బిల్లు ప్రథమ పఠనంపై జరిగిన వోటింగ్‌లో డి. ఎం. కె. సభ్యులు పాల్గొనలేదు. ఆ తరువాత వారు నిరసన సూచనగా సభ నుంచి నిష్క్రమించారు.

బిల్లును పరిశీలిక సంఘానికి పంపాలని శ్రీ రాజనారాయణ్ (ఎస్. ఎస్. పి.) చేసిన సవరణను సభవారు అంతకుముందు తిరస్కరించారు.

భారత బంగ్లాదేశ్ సరిహద్దు గుర్తింపుపై అవగాహన

న్యూఢిల్లీ, మే 15: భారత బంగ్లాదేశ్ సరిహద్దులో యింతవరకు యిదమిద్దంగా తేలని భాగాల గుర్తింపు సూత్రాల విషయమై ఉభయ దేశాల మధ్య పూర్తి అవగాహన కుదిరిందని తెలుస్తున్నది.

ఉభయ విదేశాంగమంత్రులు శ్రీ స్వరణ్‌సింగ్, డా. కమాల్‌హుస్సేన్ నిన్న రెండు పర్యాయాలు నాలుగు గంటలు చర్చ జరిపారు. వారి అవగాహన వివరాలు తెలియరాలేదు. అయితే సంయుక్త ప్రకటనలో వివరిస్తారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, బంగ్లాదేశ్ ప్రధాని షేక్‌ముజిబుర్‌రహమాన్ నిన్న రెండు సమావేశాలు జరిపారు.

సంయుక్త ప్రకటన పై సంతకాలు జరుపడానికి నేడు మరొక పర్యాయం కలుసుకొనవచ్చు.

ఆర్థిక విషయాల పరిశీలిస్తున్న రెండు వర్గాలవారు ఒప్పందాలకు తుది రూపం యివ్వడానికి సంయుక్త సమావేశం జరిపారు.

ఉపఖండం వ్యవహారాల పై విదేశాంగ మంత్రులు యిద్దరు ముఖ్యంగా సమాలోచనలు జరిపినట్టు తెలుస్తున్నది. వివిధ దేశాల మధ్య సంబంధాల విషయం పరిశీలించి వుంటారు. చర్చలలో చైనా ప్రస్తావన వచ్చి వుంటుందని భావిస్తున్నారు.

పెకింగ్‌లో విందు సందర్భంగా చైనా ఉపప్రధాని శ్రీ టెంగ్‌హిసయోపింగ్, పాక్ ప్రధాని శ్రీ భుట్టో చేసిన ప్రసంగాలను భారత బంగ్లాదేశ్ ప్రధానులు, విదేశాంగ మంత్రులు తమ సమావేశాలలో దృష్టిలో ఉంచుకున్నారు.

ఉపఖండంలో మనగల శాంతి మామూలు సంబంధాలకోసం కృషి చేయ డానికి ఉభయ ప్రధానులు దీక్ష బూనారు. పాకిస్తాన్ కూడా యిందుకు దోహదం చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

భారత్‌నుండి బంగ్లాదేశ్‌కు తొగ్గు సర్దులు బాగా సాగించాలని సంయుక్త సమావేశం వారు అంగీకరించారు.

హైద్రాబాద్‌లో టీచర్లు ఎన్. జి. ఒ. ల ధారణ

హైదరాబాద్, మే 15: దాకధరలకు అత్యవసర వస్తువుల సరఫరా కేంద్రం రేట్లలో కరవుభత్యం, 250 రూపాయలు కనీస వేతనం ప్రాతిపదికగా వేతనం స్కేళ్ళ, సవరణ ఎన్. జి. ఒ. నాయకులు శ్రీ బి. బి. రామకృష్ణారావు, శ్రీ కె. ఆర్. అమోన్‌కు తిరిగి ఉద్యోగాలు కోరుతూ జంటనగరాలకు చెందిన ఉపాధ్యాయులు, ఎన్. జి. ఒ. లు నాల్గవ తరగతి ఉద్యోగులు, ప్రెస్ కార్మికులు, వైద్య ఉద్యోగులు నేడు సచివాలయం వద్ద ధారణ జరిపారు.

సంయుక్త కార్యాచరణ మండలి కన్వీనర్ శ్రీ ఎ. శ్యామసుందరరావు ధారణ ప్రారంభిస్తూ, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి యిది నాంది మాత్రమేనని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఒ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారావు మాట్లాడుతూ, రైల్వే సిబ్బంది వివాదాన్ని సంప్రదింపుల ద్వారా పరిష్కరించకుండా ప్రభుత్వం వారి పై దమనకాండ సాగిస్తున్నదని ఆరోపించారు.

రైల్వే సిబ్బందిలో సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ, సభలు, వూరేగింపులలో పాల్గొనవలసిందని తన సభ్యులకు కార్యాచరణమండలి సలహా యిచ్చింది.

చైనాపట్ల బుజ్జగింపు దోరణి: రాబీరే విమర్శ

న్యూఢిల్లీ, మే 15 : భారత ప్రభుత్వం చైనాను బుజ్జగించే దోరణిని అనుసరిస్తోందని ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ రాబీరే నిన్న రాజ్యసభలో ఆరోపించారు.

పెకింగ్ విందులో చైనాప్రధాని కాశ్మీర్ గురించి అమిత్రదోరణిలో ప్రకటన చేసినప్పుడు భారతీయ దవుత్య వ్యవహార్త ఆ విందు నుంచి నిష్క్రమించిన సంఘటనపై ప్రభుత్వం ఎందుకు మవునంగా వున్నదని ఆయన అడిగారు.

భారత్—పాక్ చర్చలు

న్యూఢిల్లీ, మే 15 : కమ్యూనికేషన్ సంబంధాలు, ప్రయాణ సౌకర్యాల పునరుద్ధరణపై భారత్— పాకిస్తాన్‌ల మధ్య చర్చలు జూన్ రెండవ వారంలో జరగాలని పాకిస్తాన్‌కు భారత్ సూచించింది.

ఈ నెలాఖరులో ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు జరగాలని సూచిస్తూ పాకిస్తాన్ సంపిన దర్యాప్తానికి సమాధానంగా భారత్ ఈ సూచన చేసింది.

బస్సు జమీగొల్వేపల్లి వద్ద ప్రమాదం

గుడివాడ, మే 15 : మొన్న సాయంత్రం సుమారు 4.30 గంటలకు గుడివాడ డిపోకి చెందిన ఒక ఆర్. టి. సి. బస్సు జమీగొల్వేపల్లి క్రాస్ వద్దకు రెండు ఫర్లాంగులు ఇవతల ప్రమాద వశాత్తు రోడ్డు ప్రక్కన ఉన్న కాలవలో పడింది. ఆ సమయంలో అందులో 47 మంది ప్రయాణీకులు ఉన్నారు. 8 మందికి స్వల్ప గాయాలు తగిలాయి. ఇద్దరికి మాత్రం చేతులు విరిగినట్లు అనుకుంటున్నారు. డిపోమేనేజరు శ్రీ హనుమంతరావు ఇతర అధికారులు ప్రమాద స్థలాన్ని సందర్శించారు.

* * *

నిన్న గుడివాడ రైల్వే సెక్షన్‌కు చెందిన రైల్వే సిబ్బందిలో 482 మందికి 72 మంది మాత్రమే తమ విభాగాలకు హాజరు కాలేదని, పరిస్థిత

ఢిల్లీ బస్సు డిపో వద్ద బాష్పవాయు ప్రయోగం

న్యూఢిల్లీ, మే 15 : ఢిల్లీ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఉద్యోగులు దక్షిణ ఢిల్లీలోని కల్కాజీ డిపో నుంచి కొన్ని బస్సులు బయటికి వస్తూ ఉండగా, రాళ్లు రువ్వుతుండ, వారిని చెల్లాచెదురు చేయడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు.

బంద్ పిలుపు ప్రకారము డి. టి.సి. ఉద్యోగులు నినాదాలు హోరుకాక, ఉదయాన డిపో బయట నిలబడి, బస్సులు నడపడానికి సిద్ధపడిన విదేయులైన సహచరిని నిరోధించడం ప్రారంభించారు. ఒక డి. టి. సి. బస్సును నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థులు బలవంతంగా ఎక్కడికో తీసుకు పోయారు. పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో బస్సులపై రాళ్లు రువ్విన సంఘటనలు జరిగాయి.

కోజికోడ్‌లో లాఠీ చార్జి

కోజికోడ్, మే 15 : పారిశ్రామిక కార్మికులు పూలేగింపుగా రైల్వేకాలనీ స్టేషన్ వెడుతుండగా పోలీసులు లాఠీచార్జీ చేయగా 40 మంది గాయపడ్డారు. ఇద్దరికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

వర్ణాంతర వివాహం చేసుకున్న దంపతుల బర్తరఫ్

చండీఘర్, మే 15 : మహిళ్పూరులో ఒక కళాశాలలోని యిద్దరు అధ్యాపకులు వర్ణాంతర వివాహం చేసుకున్నందుకు వారిని ఉద్యోగాలనుంచి తొలగించిన సంఘటన నిన్న ఇక్కడ వెల్లడయింది.

జాట్ తెగకు చెందిన శ్రీమతి జస్వీందర్ కపుర్, షెడ్యూల్డు కులానికి చెందిన శ్రీ అజిత్‌ము గత ఏడాది అక్టోబరులో వివాహం చేసుకున్నారు. వీరిద్దరు అంగ్రా ధ్యానకులు.

పంజాబ్ విశ్వవిద్యాలయ సిండికేట్ నియమించిన ట్రిబ్యునల్ ఈ దంపతులకు తిరిగి ఉద్యోగాలు యివ్వాలని తీర్పు చెప్పింది. కాని కళాశాల మేనేజింగ్ కమిటీ ఈ తీర్పును పాటించలేదు. ఈ కాలేజిపై తీసుకునే చర్య గురించి పరిశీలించడానికి సిండికేట్ ఈ నెలాఖరులో సమావేశం జరుపుతున్నది.

పాతబావిలో 6 గురు మృతి

జైపూర్, మే 15 : ఇక్కడికి సమీపంలోని సాతబావిలో పనిచేయడానికి వెళ్లిన ఆరుగురు, దానిలోపలి విషవాయువు పీల్చి పూడికాక మరణించారు. వీరి శవాలను తీయడానికి వెళ్లిన మరొకరు కూడా స్పృహ తప్పగా, వెంటనే అతనిని పైకి తెచ్చి అపస్మృతిలో చేర్పించడ్డు అధికార వర్గమానం తెలిపింది.

—:o:—

ఎలుకల నగరం

బ్యాంకాక్, మే 14 : బ్యాంకాక్‌లోని ఎలుకలు- దాదాపు నాలుగు కోట్లు—ఎక్కువగా ప్రతిపోలుస్తున్నవి. పెరుగుతున్నవి. దానికి కారణం—పట్టణంలోని పెత్తాదారుల తీరు చెప్పుకున్నది లేదు గనుక.

ఎగర ఆరోగ్యశాఖ ప్రతినిధి ఒకరు నిలేరులో మాట్లాడుతూ బ్యాంకాక్‌లో 200 లక్షల ఎలుకలు కలవని చెప్పారు.

వాటిని గురించి జరిగిన పరిశోధన వివరాలు-అయిన చెప్పడమో ఒక సంవత్సరం క్రితం ఎలుకలు మానవులు నిస్సత్తి ఎదుర్కొని ఒకటిగా వుండేవి. ఇప్పుడు పరిస్థితి ఒకటిగా కూర్చుకొందని.

ఎలుకల సంఖ్య ఇంత వృద్ధితగా పెరగడానికి ఆరోగ్యశాఖ అధికారి చెప్పిన కారణం నగరంలో కుప్పలు పడే చెత్తాచెదారం నానాటికి పెరిగిపోవడం.

—:o:—

తెలుగు విద్యార్థులకు ఉచిత హాస్టలు

కోయంబత్తూరు, మే 15 : తెలుగు తేలుగు గల కాలేజి విద్యార్థుల కోసం ఉచితహాస్టలును వచ్చే జూన్ ఆరునకు ఇక్కడ నిర్మిస్తున్నారు. వానిలో హరిజనులకు, వెనుకబడిన వర్గాల వారికి తొలి ప్రాధాన్యత వుంటుంది. ఒక్కొక్క విద్యార్థికి సాలుకు రు. 2500 ఖర్చు చేస్తారు. భోజనం, వసతి, పుస్తకాల ఖర్చు లన్నీ దీనిలో చేరివుంటాయి. వారికి కావలసిన మొత్తాలు సాంఘిక సేవా సంస్థల ద్వారా సమకూరుస్తారు.

ఉపఖండంలో సంబంధాల మెరుగుదల: పాక్, చైనాల హర్షం

న్యూఢిల్లీ, మే 15 : భారత ఉపఖండంలో సంబంధాల మెరుగుదలలో ఇటీవల సముచిత పరిణామాలు కలగడం పట్ల పాకిస్తాన్, చైనాలు హర్షం తెలిపాయి.

పెకింగ్‌లో పాక్ ప్రధాని భుట్టో నాలుగు రోజుల పర్యటన ముగిసిన సందర్భంలో నిన్న పెకింగ్‌లోను, ఇస్లామాబాద్‌లోను సంయుక్త ప్రకటన విడుదలైంది.

కాని ఈ ప్రాంతంలో విస్తరణ దోరణుల పట్ల అక్రమత్తంగా వుండటం అవసరమని ఈ ప్రకటనలో నొక్కివెప్పారు.

సమితి సర్వ ప్రతినిధి సభలోను, భద్రతా మండలిలోను చేసిన తీర్మానాలను అమలు పరచడంవల్ల, భారత్, పాక్, బంగ్లాదేశ్‌ల మధ్య ఒప్పందాలు కుదిరినందువల్ల ఉపఖండంలో సంబంధాలు మెరుగుపడినవని పేర్కొన్నారు.

పాక్, చైనాల మధ్య మైత్రి అభివృద్ధి చెందుతున్నదని, భుట్టో పర్యటనవల్ల ఇది మరింత బలపడిందని తెలిపారు.

చైనా నాయకులతో తాను జరిపిన చర్చలు ఏదేశానికి వ్యతిరేకంగా ఉద్దేశించబడినవికావని అన్నిదేశాలతోను స్నేహ సంబంధాలు కలిగి వుండాలన్న సూత్రం ప్రాతిపదికపై తాము చర్చలు జరిపామని భుట్టో అన్నారు.

పంచసూత్ర ప్రాతిపదికపై ఉపఖండంలోని దేశాల మధ్య సత్సంబంధాలు అభివృద్ధి కాగలవని పాక్, చైనాలు ఆశాభావం వ్యక్తపరచాయి.

పాకిస్తాన్ తన స్వాతంత్ర్య, సార్వభౌమత్వం కాపాడుకొనడానికి కొనసాగిస్తున్న పోరాటానికి చైనా మద్దతు కలదని ప్రధాని చౌ ఎన్—లై ప్రకటించారు. ఈ సంయుక్త ప్రకటనను పాక్ రేడియో ప్రసారం చేసింది.

గన్నవరంలో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

గన్నవరం, మే 15 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేటి ఉదయం విమానంలో దిగారు. రోడ్డు భవనాల శాఖా మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు, బ్లాకు కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ ముల్పూరి వెంకటేశ్వరరావు, శ్రీ కొల్లిపాక వీరరాఘవరావు, శ్రీ జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. వేణుగోపాల్, ఎస్. పి. శ్రీ ఆర్. జె. దొర, కృష్ణా, గోదావరి, గుంటూరు జిల్లాలనుండి పలువురు ఎం. ఎల్. ఎ. లు, కాంగ్రెసు కార్యకర్తలు ముఖ్యమంత్రిని కేంద్రమంత్రిని పుష్పమాలలతో ముంచెత్తారు.

—:o:—

గన్నవరం ప్రాంతంలో మంచినీటి కొరత

గన్నవరం, మే 15: గన్నవరంలోను, పరిసర మెట్ట గ్రామాలలోను మంచి నీటి కొరత ఏర్పడింది. రు. 45 లక్షలవ్య యంతో గన్నవరం సహా 11 గ్రామాలకు మంచినీరు సప్లయి చేసే పథకం ఒకటి అమలులోకి వస్తుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కేశవరావు చెప్పారు. (స్వ.వి)

బంగాళాఖాతం కోస్తాలో చేపలవేట కేంద్రం

విశాఖపట్నం, మే 15 : సముద్ర ఆహార వ్యవసాయ సంస్థ తాలూకు మత్స్య పరిశ్రమాభివృద్ధి సర్వేసుల ప్రధానాధికారి శ్రీ డబ్ల్యు పి. యాపిల్‌యార్డ్ నాయకత్వాన ఆరుగురు సభ్యులతో కూడిన స్టీడిష్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ బృందం భారతదేశం తూర్పు కోస్తాలో "లోతు సముద్రంలో చేపల వేటాడే కేంద్రాన్ని" నెలకొల్పేందుకు గల మార్గాలను సర్వేచేసి, నిన్న ఇక్కడ జిల్లా, రాష్ట్ర అధికారులతో చర్చలు జరిపింది.

శ్రీ యాపిల్‌యార్డ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమం బంగాళాఖాతంలో లోతు సముద్రం చేపల వేట కేంద్రం ఏర్పాటుకు దోహదపడ్డాయన్నారు. తమ బృందం ఈ దేశానికి అన్ని విధాల—చెప్పవలసి సహాయం ఇవ్వడం మొదలైన వాటిలో—తోడ్పడగలదని, ఈ కేంద్రం ఎగుమతులకు ప్రాధాన్యం ఇవ్వగలదని తెల్పారు.

ఎత్తిమ కోస్తాలోని కేంద్రాలు ఎలా పని చేస్తున్నాయో చూచేందుకు ఈ బృందం ఇంతకు ముందు కొచ్చిన్, బొంబాయిలను సందర్శించారు.

బంగాళాఖాతం కోస్తా శీతోష్ణస్థితి మత్స్య పరిశ్రమలాభివృద్ధికి అత్యంత అనుకూలమైనదిగా ఉన్నదని శ్రీ యాపిల్‌యార్డ్ అన్నారు. తమ పర్యటన కార్యక్రమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు ఎంతో స్నేహభావంతో తోడ్పడ్డారని తెల్పారు. (స్వ.వి)

—:o:—

రాష్ట్ర మంత్రివర్గం

హైదరాబాద్, మే 15: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఈనెల 18 మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలోని మంత్రి వర్గం గదిలో సమావేశం అవుతుంది.

రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్

రాజమండ్రి, మే 15 : రాజమండ్రి, ప్రకాశకులు, చిత్రాలు ప్రభుత్వ ఆసుపత్రికి మేము అంబులెన్సు చేస్తాం, రు. 96,000 మంజూరు చేయబడినది, కాని రాజమండ్రి లోని ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్సు ఇంకా వస్తలేదు, కాగా అది పెండింగ్‌లో వుందో ఆసుపత్రి అధికారులకు తెలియదు. ఇక్కడ ఇప్పటికి ప్రభుత్వ ఆసుపత్రి నిలవ సంఘం సమావేశములో నొక్కివెప్పబడింది. దాని నిర్ణయంలో వెంటనే కార్యదర్శి పత్రికలకు రాసి, ఇక్కడ ఆసుపత్రికి అంబులెన్సు వస్తే చేయడము కు ఆసుపత్రికి వెంటనే వ్యాన్ పంపడం చేయాలని సంఘ సంఘం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

సంఘం అధ్యక్షులు, మాజీ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ వి. ఎస్. రంగారావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆసుపత్రి సమీప సంఖ్య 200 లకు పెంచాలని, ఆసుపత్రి సమీప భాగములో నివాస రాజాలను గల నిర్మాణానికి అనుమతులివ్వాలని, సమీప ఉద్యోగులకు పెంచవలసిందిగా తీర్మానించడ్డాయి.

శ్రీయులు వి. ఎల్. ఎన్. వెంకట్రావు మజుమ్దార్, స్థానిక కాపు సభ్యులు శ్రీ జక్కంపూడి సత్యనారాయణరావు, సాలాటి అప్పారావు, ఎన్. ఎ. దాసు, కుసుమ నాగన్న ప్రభృతులు ప్రసంగించారు. స్వ.వి.

—:o:—

న్యూఢిల్లీ, మే 15 : హైకోర్టు—సుప్రీం కోర్టులలో జడ్జీలు, ప్రధాన న్యాయమూర్తుల నియామకాలలో మంత్రివర్గం ప్రవర్తన చాలా మితిమీరుతున్నదని శ్రీ రాజ నారాయణ్ (ఎస్. ఎస్. పి.) ఒక ప్రకటన చేశారు.

కేరళ మంత్రివర్గం స్థితి: డాక్టర్ శర్మ వ్యాఖ్యానం

మద్రాసు, మే 15 : కేరళలో ఇప్పటి సంకీర్ణ మంత్రివర్గం స్థానంలో ప్రభుత్వం ఒక "ప్రజల్ప్రభుత్వం" వర్తమాన కేరళలో సంకీర్ణ కమ్యూనిస్టు పార్టీ, అఖిల భారత ప్రభుత్వాల సంబంధం కాంగ్రెస్ అధ్యక్షులు దాక్టర్ శంకర్‌దయాల్‌శర్మ నిన్న ఇక్కడ చెప్పారు.

ఇదా సమయం చెప్పలేం కేరళ ప్రస్తుత మంత్రివర్గం కొనసాగుతున్నా వ్యతిరేకిస్తున్నా అని చెప్పి 66 మంది శాసన సభ్యుల సంతకాలు కలవు నమోదయినవి వుంటుంది. అలా కాకుండా సమయో కొనసాగే పక్షం పూర్తి "ఆ హామీ ఆయన కొచ్చిన్ సమస్యాత్మకమైన రాజకీయ ఇక్కడ అగిస్తుంది వెళ్లేసరులో మాట్లాడుతూ అన్నారు.

దాదాపాలం అధ్యక్ష సుస్థిర ప్రభుత్వాన్ని అనుభవిస్తున్న కేరళ ప్రజలు సమస్యలు ప్రభుత్వం హామీలు కోరుతున్నట్లు కనిపించడం లేదని కూడా ఆయన వివరించారు.

ముస్లింలీగ్ అధ్యక్షునితో అభిప్రాయం

కొచ్చిన్, మే 15 : శ్రీ ఇబ్రహీంకుంజు మాస్టరుతో, భారతముస్లింలీగు అధ్యక్షుడు ఇక్కడ మాట్లాడుతూ కేరళ మంత్రివర్గం సంప్రదించడానికి వెంటనే వచ్చిన ప్రయత్నం విఫలమైనన్నారు.

ముస్లింలీగు ప్రతినిధులు ఆరుగురితో సుదీర్ఘ సమావేశం అనంతరం శ్రీనయినార్ విలేకరులతో మాట్లాడుతూ ఈ ఆరుగురు ప్రతిపాదనలతో కాంగ్రెస్‌ను సంప్రదించడం సర్కారుకు ప్రయత్నం పూర్తిగా పోయిందని తాను భావించడంలేదని, ముస్లింలీగులోని అభిప్రాయభేదాలు పరిష్కారం కావచ్చునే ఆశాభావంతో వున్నామని కూడా అన్నారు.

—:o:—

విద్యార్థుల ధోరణి: విద్యామంత్రి ఆవేదన

తిరువలి, మే 15 : విద్యార్థులకు విద్యాభ్యాసంపట్ల ఆసక్తి లేదు, సర్టిఫికేట్ల మాత్రం కావాలంటున్నారు. అధ్యాపకులకు బోధనపట్ల ఆసక్తిలేదు. కాని యు. జి. సి. స్కేళ్ళు కావాలంటున్నారు. కార్మికులు పని చేయరు కాని వేతనాలు కావాలంటున్నారు. రైతులకు మడిదున్నడం కష్టపడి పని చేయడం యిష్టం లేదు, కాని ఎక్కువపంట దిగుబడి వుండాలంటున్నారు. దురదృష్టవశాత్తు దేశంలో యిలాంటి దోరణి ప్రబలంగా వున్నది. దేశం ఎలా బాగుపడుతుంది" అని విద్యాశాఖామంత్రి శ్రీ ఎం. ఎ. కృష్ణారావు ఆవేదన వెలిబుచ్చారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం జాతీయ సాంఘిక సేవా విభాగం సమావేశంలో శ్రీ కృష్ణారావు నిన్న ప్రసంగించారు.

విద్యార్థులు సర్టిఫికేట్లనే కోరుతున్నట్లయితే విజ్ఞానం కోసం కాక సర్టిఫికేట్ల కోసమే విద్యాభ్యాసం చేస్తున్నట్లయితే మీకు విద్యార్థులకు మాకు (విద్యాశాఖకు) ఎందుకింత ప్రయాస ?అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ నిరర్థకమయిన విద్యకోసం కోటా దిరూపాయలను ఖర్చుపెడుతోందని ఆయన చెప్పారు.

పాఠశాలకు, లేదా కళాశాలకు వెళ్ళనప్పుడు కుండా పదవసన్నసు జట్టి 10వ ఏట ఒక రకం సర్టిఫికేట్ 16వ ఏట మరోక రకం సర్టిఫికేట్ 20వ ఏట డిగ్రీ అనిదంగా సర్టిఫికేట్లు యిస్తేచాలునని చెప్పండి ఇదంతా ఎందుకు"అని ఆయన అన్నారు.

విద్యార్థుల దృక్పథం మారనిదే నిరుద్యోగ సమస్య పరిష్కారంకాదు, విద్యార్థులు బాగుపడరు, దేశం బాగుపడదు అని ఆయన చెప్పారు.

—:o:—

రైల్వే కాలనీలో మకాం: గోపాలన్ హెచ్చరిక

తిరువేంద్రం, మే 15 : రైల్వే కాలనీలో నివసిస్తున్న ఉద్యోగులపై పోలీసులు దమనకాండ కొనసాగిస్తున్నారని చెప్పి 66 మంది శాసన సభ్యుల సంతకాలు కలవు నమోదయినవి వుంటుంది. అలా కాకుండా సమయో కొనసాగే పక్షం పూర్తి "ఆ హామీ ఆయన కొచ్చిన్ సమస్యాత్మకమైన రాజకీయ ఇక్కడ అగిస్తుంది వెళ్లేసరులో మాట్లాడుతూ అన్నారు.

కాంగ్రెస్ నాయకులు సెప్టెంబరులో కాలనీకి వచ్చి ఉద్యోగులను సమీపించి చేరవలసిందిగా ఒత్తిడి చేశారని కూడా మహిళలు ఆరోపించారు. 144 వ సెక్షన్ అమలులో వుండగా స్టైక్ ద్వారా నాయకులు ప్రకటనలు చేశారని, కాగా రైల్వే ఉద్యోగులను కోపరేటివ్ స్టోర్స్ పట్ల అకారణంగా అరెస్టు చేశారని వారు తెలిపారు. పోలీసులు ప్రతి చోటికి వెళ్లి, రైల్వే ఉద్యోగులు పనులకు వెళ్లాలని లేకపోతే అరెస్టు చేయబడతారని అంటూ వచ్చారని వారు అన్నారు. మహిళల ప్రతినిధి వర్గంలో కొందరు రైల్వే ఉద్యోగులు కూడా వున్నారు.శాసనమండలి సభ్యుడు, దక్షిణమధ్య రైల్వే కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. రామారావు ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

పోలీసుల దౌష్ట్యం జరగనివి, కాలనీలో వారు ఎవరి పనులు వారు హాయిగా చేసుకోవచ్చునని ముఖ్యమంత్రి సమాధానం చెప్పినట్లు చెప్పబడుతున్నది.

శ్రీ గోపాలన్ ఒక లేఖ వ్రాస్తూ ఈ అత్యాచారాలను విడనాడకపోతే తాము కాలనీలో వుండి వీటిని ఎదుర్కొనడమో తుదముట్టించడమో చేయగలమన్నారు. తాము కాలనీలకు వెళ్ళి వివారణ చేయగా పోలీసులు ఈ కాలనీలపై దాడిచేసి, స్త్రీలను, పిల్లలను ఒకే మాదిరిగా హింసించారని చెప్పినట్లు పేర్కొన్నారు.

రైల్వే సిబ్బందిపై పోలీసుల వేధింపు: మహిళల ఫిర్యాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 15: సికింద్రాబాద్ రైల్వే కాలనీలో నివసిస్తున్న రైల్వే ఉద్యోగుల భార్యలు పందమంది నిన్న ఒక ప్రతినిధివర్గంగా ముఖ్య మంత్రిని కలుసుకుని సికింద్రాబాద్ రైల్వే కాలనీలోని రైల్వే ఉద్యోగులు, వారి భార్యలను పోలీసులు వేధిస్తున్నారని తెలిపారు.

కాంగ్రెస్ నాయకులు సెప్టెంబరులో కాలనీకి వచ్చి ఉద్యోగులను సమీపించి చేరవలసిందిగా ఒత్తిడి చేశారని కూడా మహిళలు ఆరోపించారు. 144 వ సెక్షన్ అమలులో వుండగా స్టైక్ ద్వారా నాయకులు ప్రకటనలు చేశారని, కాగా రైల్వే ఉద్యోగులను కోపరేటివ్ స్టోర్స్ పట్ల అకారణంగా అరెస్టు చేశారని వారు తెలిపారు. పోలీసులు ప్రతి చోటికి వెళ్ళి, రైల్వే ఉద్యోగులు పనులకు వెళ్లాలని లేకపోతే అరెస్టు చేయబడతారని అంటూ వచ్చారని వారు అన్నారు. మహిళల ప్రతినిధి వర్గంలో కొందరు రైల్వే ఉద్యోగులు కూడా వున్నారు.శాసనమండలి సభ్యుడు, దక్షిణమధ్య రైల్వే కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. రామారావు ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

పోలీసుల దౌష్ట్యం జరగనివి, కాలనీలో వారు ఎవరి పనులు వారు హాయిగా చేసుకోవచ్చునని ముఖ్యమంత్రి సమాధానం చెప్పినట్లు చెప్పబడుతున్నది.

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు :—
Indian Homoeopathy Institute, Kumbakonam - 612001.

శ్రీ గుడివాడ డి. మున్సిఫ్ కోర్టులో
O. P. 17/1974
కోర్టు వారు - పిటిషనరు
and
1. కొన్ని పరుగుల పేరు } రెస్పాండెంట్స్
2. ఆలమూరి ఆతారావు

పకటన

పిటిషనరు భర్త లేదు కొత్త కుటుంబరావు నరసాపురంలో స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా గుమస్తాగా పనిచేస్తూ 1973 సం. 189 నెంబరులో సంపాదించిన రు. 20,147.00 లు సదరు కుటుంబరావుగారు 25—10—1973 వ తేదీన వ్రాయించిన వీలునామా ప్రకారము నీవేనని కుటుంబ సభ్యులు నిర్ణయించుకుంటున్నారు. వారు తప్పు పట్టి నేను భర్త నేను భిక్షువు. ఆయన లోకి వచ్చి కొన్నిసంవత్సరాలు గడ్డకొనుటకు పిటిషనరు పిటిషను దాఖలు చేసినందున ఎవరి పైన ఎట్టి అడ్డంకులు ఉన్నయెడల పైన కోర్టు వారికి 15—6—74 వ తేదీన ఉదయం 11 గంటలకు హాజరై తెల్పుకోవలెను. లేని యెడల కొట్టివారు పిటిషను ఉత్తర్వులు ఇవ్వగలరని ఎవ్వరికు తెలియుచున్నదనియు తెల్పనది.

టి. వి. శర్మ,
పిటిషనరు తరపు అడ్వకేటు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
టిఎల్‌సి సర్కిల్, కడప
టెండరు నోటీసు
1974 — 75 సంవత్సరమునందు

గూడూరు రైల్వే స్టేషన్ నుండి గూడూరు సబ్‌స్టేషన్ వరకు టి. ఎల్. సి. స్టార్లు యార్డ్‌నకు ACS కండక్టర్ స్టీలు డ్రమ్ములు, టవర్ విభాగములు, ఇన్‌సులేటర్ డిస్కులు సిమెంటు పరికరము ఇనుప సామాగ్రి వగైరాల వంటి 220 కి. వి. రైసు మెటీరియల్సులో 3000 ఎం.టి. రవాణా చేయుటకై సూపరింటెండింగ్ ఇంజనీరు టిఎల్‌సి/కడప వారిచే కంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు దాఖలు కోటులో అందుకొనబడును.

టెండరు స్పెసిఫికేషనుల కాపీలు కావలసినవారు వారిని యీ ఆఫీసునుండి సెట్టు ఒకటికి రు. 5.15 (అయిదు రూపాయలు పదియు పదునైదు పైసలు మాత్రము) రొకడమగా లేక మనియార్డరు ద్వారా చెల్లించి వీ5 అకౌంటెంటు టిఎల్‌సి కడపవారి నుండి ఆఫీసు పని వేళలలో తేది 17—6—74 సా. 5 గంటలవరకు పొందవచ్చును. ఈ తేదీకి పరిమిలా టెండరు ఫారముల కొరకై అడుగుకొనబడు అభ్యర్థనలు నిరాకరింపబడును.

టెండరు అందుకొనబడుటకు లభించు తేదీ మరియు వేళ 18—6—1974 నాడు సా. 3 గంటల వరకు. అదేదినమున టెండరు సా. 4 గంటలకు ఆ సమయమున హాజరై యుండు టెండరర్లు లేక వారి అధికారము గల ప్రతినిధుల యెదుట తెరువబడును.

ఫోన్: 221.
తంతి: Tralicon

(పి. కృష్ణమూర్తి,)
సూపరింటెండింగు ఇంజనీరు,
టి.ఎల్.సి. సర్కిల్: కడప.

ప్రయినింగ్

రేడియో మెకానిక్స్, స్టేషన్ మాస్టర్లు, పోలీస్ ఆపరేటర్ల ఉద్యోగాలకు శిక్షణ ఇవ్వబడును. పూర్తి వివరాలకు 50 పైసల స్టాంపులు తీసుకుంది అడ్రసుకు పంపాలి.
A. P. T. T. College (Recognised) Tilak Road, Tirupati.

అమ్మకము

విజయవాడ సత్యనారాయణపురంలో వెయ్యి గజముల స్థలములో అయిదు మొత్తముగానైని 500 గం.ల స్థలము, 500 గం.ల స్థలములో యిల్లు విడివిడిగా గాని అమ్మబడును.
వివరములకు : విజయ పబ్లిసిటీస్, సత్యనారాయణపురం, విజయవాడ—11.

శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, భద్రాచలం
టెండరు నోటీసు
No. E1/172/73. Dt. 13-5-74

ఈ క్రింద సంతకము చేసినవారిచే ఈ క్రింద కనుపరచిన అంశములకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలా చేయదలచుకున్నవారు ప్రతి ఒక్కరు ఆయా అంశములకు ఎదురుగా సూచించిన ప్రకారము డిపాజిటు తేది. 23—5—74 సా. 5 గంటలలోగా దాఖలు చేసుకొనవలెను. సీల్డు టెండర్లను 24.5.74 తేది సాయంత్రం 4 గంటలలోగా భద్రాచలం దేవస్థానం ఆఫీసులో దాఖలు చేసుకొనవచ్చును. సదరు టెండర్లు అదే రోజున సాయంత్రం 5 గంటలకు టెండరుదార్ల సమక్షములో తెరువబడును. సదరు అంశములు భద్రాచలంలో దేవస్థానంవారు తెల్పిన చోటున పంపిణీ చేయవలెను.

ఎ.నెం.	వివరములు	కావలసినసంఖ్య	కట్టవలసిన డిపాజిటు
1.	3' మరియు 4' డయామీటరుగల సిమెంట్‌కాంక్రీట్ 160 R.F.T. స్పర్ స్పైపులు.		రు. 300
2.	పై స్పైపులకు కావలసిఉన్న కాలర్లు.		
3.	42" క్రాస్‌టాప్ 1050 ఎం.ఎం. సీలింగ్ పానులు	32	రు. 300

ఇతర వివరములు ఆఫీసులో తెలిసికొనవచ్చును.

(సం.) వి. నాగిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

ARTC
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

స్టెనోగ్రాఫర్‌గా నియమించుటకు తగిన అర్హతలు గల అభ్యర్థులనుండి ఎ.పి.ఎస్. ఆర్.టి.సి. చే దరకాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగములో ప్రవేశమలో తాత్కాలిక పద్ధతిన నియమించెదరు. కాని తర్వాత శాశ్వతము కావచ్చును.

1. జీతం స్కేలు రు. 140—9— 230—10— 280 (కనీస స్కేలుపై నెలకు మొత్తం వేతనము రు. 330/—)
అసాధారణమైన పుత్తమమైన అర్హతలు గలవారికి హెచ్చు ప్రారంభ వేతనము యిచ్చేందుకు పరిశీలించబడును.
2. వయోపరిమితి: తేది 1—1—1974 నాటికి 18 సంవత్సరములకు లోపుగా, 25 సంవత్సరములకు మించియుండరాదు. షెడ్యూలు కులములు/షెడ్యూలు తెగలకు చెందిన వర్గములకు చెందిన అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితి 5 సంవత్సరముల వరకు సడలించబడును.
3. అర్హతలు: (ఎ) గుర్తించిన యూనివర్సిటీనుండి ఒక డిగ్రీ (బి) హయ్యర్ గ్రేడు షార్ట్ హ్యాండ్, షార్ట్‌హాండులో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలను పుత్తీర్ణులై యుండవలెను.
4. ఎన్నికః అభ్యర్థులు హైదరాబాదునందు షార్ట్‌హాండు, టైప్‌రైటింగ్‌నందు పెన్నుకు హాజరు కావలెను. ఇంటర్వ్యూకు స్వంత ఖర్చులపై హాజరు కావలెను.

దరఖాస్తు ఫారములు కావలసినవారు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాద్, హైదరాబాద్—500020 పేర్లు రు. 3 లు విలువగల పోస్టల్ ఆర్డరును దాఖలు పర్చి జనరల్ మేనేజరు వారి ఆఫీసు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి, ముషీరాబాద్, హైదరాబాద్—500020 నుండి పొందవచ్చును. పోస్టు ద్వారా దరఖాస్తులు పొందదలచిన వారు స్వంత చిరునామా వ్రాసిన కవరును కూడా అభ్యర్థనతో జతపర్చి పంపవలెను. పూర్తి చేసిన దరకాస్తులు ఈ ఆఫీసుకు 31.5.74 తేదీలోగా అందవలెను.

జనరల్ మేనేజరు.

ఉషా ఎన్నెన్నో రకాలు ఎన్నికకు ఎంతో పెద్ద అవకాశం ఇప్పుడు 1974లో ఇంకా ఎక్కువ



ఉషానే కొనుక్కోండి—దాన్ని మించిన పంకా లేదు.

Chaitra-JEW-50 TEL

భారత దౌత్య వ్యవహారాలతో పాకిస్తాన్ ప్రధాని రాజీ

రావల్పిండి, మే 15 : పాకిస్తాన్ ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టో గౌరవార్థం నిన్న సాయంకాలం ఇక్కడ విందు జరిగింది. ఈ విందు సమయంలో శ్రీ భుట్టో, భారత విదేశీయ ప్రతినిధి శ్రీ లక్ష్మీ ఎన్. మెహరోత్రాతో సమావేశమయ్యారు. శ్రీ భుట్టో గౌరవార్థం మొన్న చైనీస్ ప్రభుత్వం ఇచ్చిన విందు విందు శ్రీ మెహరోత్రాకు పక్షి క్షుంటివిని దరిమిలా ఈ సమావేశం ఏర్పాటయింది. శ్రీ భుట్టో శ్రీ శ్రీ మెహరోత్రాలు అటు మొన్నటివిందులో భారతభూభాగంలో శాంతి నెలకొని వర్ధిల్లుతుందనగా శ్రీ మెహరోత్రా వెళ్లిపోవడం తమకు విస్మయం కల్గించినదని అన్నారు.

శ్రీ మెహరోత్రాను పానీయం తీసుకోకుండా సిందిగా శ్రీ భుట్టో అభ్యర్థించారు. ఈ ఇండంలో శాంతిస్థాపనకోసం తాను ఎదురు చూస్తున్నామని ఆయన అన్నారు.

శ్రీ మెహరోత్రా శ్రీ భుట్టో అభ్యర్థనను పాటించి పానీయం తీసుకున్నారు.

పాకిస్తాన్ ప్రధాని ఈ విందులో కచ్చితంగా వ్యవహరిస్తూ పాపు ఉత్సాహంగా ఆవరిష్కృతంగా పుంటు కాశ్మీర్ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనడం అనివార్యమని అన్నారు.

శ్రీ భుట్టో సోవియట్ రాయబారి శ్రీ వాసిల్లి తోల్స్టికోవ్‌తో మాట్లాడుతూ వస్తేవలో తాను మాస్కోను సందర్శిస్తున్నా నన్నారు.

చైనా ప్రభుత్వ ప్రతినిధి శ్రీ యాంగ్ సియాంపింగ్ మాట్లాడుతూ శ్రీ భుట్టో చైనా సర్వసమస్యలు పరిష్కారం చేసి మైత్రి, సహకార సంబంధాలను పెంపొందించడంలో సంతృప్తిపడుతుందని పలికారు అభిప్రాయపడినారు అన్నారు.

ఇలా సాగుతూ శ్రీ భుట్టో చేసిన ఒక వ్యాఖ్యను పరిపక్వ పరిజ్ఞానంతో సమర్థించడం ద్వారా భారతీయ ప్రభుత్వ వ్యవహార్థ పరిజ్ఞాన ఈ సందర్భంలో పాకిస్తాన్ సమస్యలు పరిష్కరించుకోవడం తమకు విస్మయం కల్గించినదని అన్నారు.

శ్రీ భుట్టో శ్రీ మెహరోత్రా మాట్లాడుతూ మొన్నటి సిందూరంలో సేనలు సందర్శించి తాము ఎదురు చూస్తున్నామని ఆయన అన్నారు.

శ్రీ మెహరోత్రా శ్రీ భుట్టో అభ్యర్థనను పాటించి పానీయం తీసుకున్నారు.

పాకిస్తాన్ ప్రధాని ఈ విందులో కచ్చితంగా వ్యవహరిస్తూ పాపు ఉత్సాహంగా ఆవరిష్కృతంగా పుంటు కాశ్మీర్ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనడం అనివార్యమని అన్నారు.

శ్రీ భుట్టో సోవియట్ రాయబారి శ్రీ వాసిల్లి తోల్స్టికోవ్‌తో మాట్లాడుతూ వస్తేవలో తాను మాస్కోను సందర్శిస్తున్నా

గుంతకల్, గుత్తిలో పోలీసుల దౌర్జన్యం: కార్మికనాయకుల ఫిర్యాదు

హైదరాబాద్, మే 15 : గుంతకల్, గుత్తి కేంద్రాలలో సమ్మె చేస్తున్న రైల్వే కార్మికులను పోలీసులు వేధిస్తున్నారని భారతీయ రైల్వే కార్మికుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి కేంద్ర సంప్రదింపుల సంఘం సభ్యుడు శ్రీ సి.కె. కుమారన్, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి, శాసనసభ్యుడు శ్రీ కె.ఎల్. నరసింహారావు ఫిర్యాదు చేశారు.

గుంతకల్ స్టేషన్లో అనేకమంది కార్మికులను ఇళ్లలో ప్రవేశించి స్త్రీలను వేధించుతున్నారని కార్మికులను భీతావహులను చేస్తున్నారని అన్నారు. కార్మికులను పోలీసులు కొడుతున్నారని కూడా వారు ఆరోపించారు. కార్మికులను అయిదు రోజులకు మించి లాకప్‌లో ఉంచిన సంఘటనలు కూడా జరిగినట్లు దృష్టికి వచ్చాయన్నారు.

—:o:—

వివాహం

"ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, మే 15 : ఆకాశవాణి పార్టిక్యులర్ స్పేషలిస్టు డైరెక్టర్ శ్రీ వెంకటేశ్వరులు తమ ద్వితీయ కుమార్తె డాక్టర్ రామలక్ష్మి శ్రీ కవుతరుసుందరరావుయ్యగారి వారికు మారుడు లెఫ్టినెంట్ కె. జె. నారాయణకు ఇచ్చి నిన్న సుప్రసిద్ధ సికింద్రాబాద్‌లో వైభవంగా వివాహం జరిపారు. వివాహానికి, సాయంత్రం ఇచ్చిన విందుకు పలువురు ప్రముఖులు హాజరై నవదంపతులను ఆశీర్వదించారు.

కనీస వేతనాల శాసనం వర్తింపు పరిధి పెంపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 15 : కనీస వేతనాల శాసనం క్రింద కు వచ్చే పరిశ్రమలు 27 ఉన్నాయని, వ్యవసాయ కమతాలు కాకుండా దీని క్రింద మొత్తం దాదాపు ఆరవైవేల సంస్థలున్నాయని, కమతాలు 40 లక్షలకు పైగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ కనీస వేతనాల మండలి అధ్యక్షులు శ్రీ కె. కేశవరావు విప్లవరాత్రి పత్రికా సిబ్బందికి సమావేశంలో చెప్పారు. ఈ సంస్థలలో ఉపాధి పొందేవారు నాలుగు లక్షల మంది ఉన్నారు. వ్యవసాయంలో 68 లక్షల మంది కార్మికులు ఉపాధిపొందుతుంది.

చలనచిత్ర పరిశ్రమ, ఇండస్ట్రీ పరిశ్రమ ముద్రణాలయాలు ఈ మండలి పరిధిలోకి రావలసి వున్నవి, మే 27వ తేదీన మండలి ఈ విషయం ఖరారు చేస్తుందని ఆయన తెలిపారు. పునర్విచారణకు సంబంధించిన మీ కేసులు నోటిఫికేషన్ నిమిత్తం ప్రభుత్వానికి సంబంధించిగిలిందని అవి త్వరలో మండలికి నివేదించబడతాయని ఆయన చెప్పారు. మరో ఎనిమిది కేసులు పునర్విమర్శ దశలో ఉన్నవని అవి త్వరలో ప్రభుత్వానికి సంపి మండలి త్వరలో వాటిని ఖరారు చేయడం జరుగుతుందని మిగతా వాటి విషయంలో కనీస వేతనంచెల్లు ఈ వరకే నిర్ణయించబడి అమలులో ఉన్నాయని ఆయన వివరించారు.

తగినంతగా సిబ్బంది లేకపోవడం కనీస వేతనాల శాసనం తగినంతగా అమలు జరగడం లేదని శ్రీ కేశవరావు చెప్పారు. అంతేగాక వారి వేతనాలు కూడా తక్కువగా ఉన్నాయని ఆయన తెలిపారు.

ఇటీవల చేసిన నిర్ణయం, అమలుకు విడిగా డైరెక్టరేట్ అవసరమని ఆయన సూచించారు.

శ్రీ పేర్ని కృష్ణమూర్తి రాజీనామా

బందరు, మే 14 : రైల్వే సిబ్బంది సమ్మెను నిర్వహించకపోవడాన్ని, 15 వ తేదీ దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో పాల్గొనబడాన్ని, రాష్ట్ర అల్. టి. సి. నేషనల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ ఆంజనేయశర్మ జారీచేసిన సర్క్యులర్‌కు నిరసనగా యూనియన్ ఆంధ్ర ప్రాంతం ప్రధాన కార్యదర్శి శ్రీ పేర్ని కృష్ణమూర్తి తమ కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు.

వివాహము

శ్రీ నామాడ వెంకటరెడ్డి గారు B-A.BL.
(Ex Manager, M. S. N. Charities, KAKINADA)
4-5-74 తేదీ రాత్రి పర్లాకిమిడి గ్రామములో స్వర్గస్థులైనారని తెలియజేయుటకువిచారించుచున్నాము పెద్దకర్మ 20-5-74 తేదీ సోమవారం కాకినాడలో మాచర్లగ్రామందుజరుగును. భర్త భార్య : రాజేశ్వరమ్మ కుమారులు : గజేంద్రరావు, లక్ష్మణరావు, సత్యనారాయణ, అప్పారావు, సత్యకుమార్, వెంకటేశ్వరప్రసాద్, వెంకటరెడ్డి
కుమార్తెలు : గొల్ల సావిత్రి, మోజే సర్వజల.

ప్రకటన

"భక్తి నివేదన" మాసపత్రిక సం. రం చందా రు. 5. శ్రీవాసుదాసాశ్రమం, నడిగడ్డ పాలెం, గుంటూరు జిల్లా. శ్రీ త్రిందండి శ్రీ మన్నారాయణ రామానుజ జీయరు స్వామిచే స్థాపించబడినది—

అందు— శ్రీ రామాయణము, భగవద్గీత, సంస్కృత మూల శ్లోకములతోను దాని కి, అత్యంత సులభము సుబోధకమగు తాత్పర్యముతోను, భక్తుల చరిత్రలతోను, శ్రీజీయరుస్వామివారు జరిపించు అఖిలభారత దివ్యదేశ, తదితర దేవాలయ జీర్ణోద్ధారణ సమితి యొక్క కార్యక్రమ విశేషములతోను ప్రచురింపబడుచుండును. వ ల యు నా రు చెంటనే ముందుగనే చందా ధనమును పంపి తెప్పించుకొనుడు.

దినపత్రికల్లో ప్రభుత్వ ప్రకటనల మొత్తం పెంపునకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 15: దినపత్రికలకు ప్రభుత్వ ప్రకటనల కోసం కేటాయించే మొత్తాన్ని పెంచవలసిందిగా హైదరాబాద్ దినపత్రికల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

నిన్న యిక్కడ స్థానిక ఆంగ్ల దినపత్రిక "దక్కన్ క్రానికల్" అధిపతి శ్రీ కె. ఆర్. పట్వాభిరావు అధ్యక్షతన ఈ సంఘం సమావేశాన్ని, డైరీ మిలాప్ హిందీ పత్రిక కార్యాలయాన్ని తన భవనం నుంచి తొలగించమని గృహనిర్మాణ మండలి యిచ్చిన ఆదేశాన్ని పునఃపరిశీలించాలని కూడా విజ్ఞప్తి చేసింది.

రాజమండ్రిలో 700 దొంగ పంచదార కార్డుల అప్పగింత

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, మే 15 : రాజమండ్రి పట్టణంలో దొంగ పంచదార కార్డులను పట్టుకునేందుకు తనిఖీ జరుగుతున్నదని తహసీల్దారు శ్రీ రావుల వెంకన్న చెప్పారు. తమదిగితవరకు సుమారు 700 దొంగ పంచదార కార్డులను అప్పగించినట్లు, ఆయన చెప్పారు.

రాజమండ్రిలో ఇది వరకు సుమారు 45 వేలు పంచదార కార్డులు ఉండేవి. వీటిలో కొన్ని దొంగ కార్డులు ఉన్నాయని అధికారులు అనుమానించి, కార్డులకు కొత్త దరఖాస్తులను పిలిచారు. అయితే ఇప్పుడు యీ దరఖాస్తులపై ఇచ్చిన కార్డులు 54 వేలకు పెరిగాయి. మళ్లీ వీటిలో కొన్ని దొంగ దరఖాస్తులను కనుగొన్నారు. అంత దొంగ కార్డులను తమకు అప్పగించాలని, లేక పోతే ఆ కార్డులు దొరికి నప్పుడు కటినంగా శిక్షిస్తామని వర్తకులను తహసీల్దార్ హెచ్చరించారు. ఈ హెచ్చరికల ఫలితంగా ఇంతవరకు తహసీల్దారుకు దాదాపు 700 కార్డులు అప్పగించబడ్డాయి.

గోధుమలు, సిమెంటు సరఫరాను వివరిస్తూ వీటిని పౌరసరఫరా శాఖకు అప్పగించాలని, దాని సరకు తక్కువయి, దురభాస్తులు హెచ్చు రావటం వల్ల, తగినంతగా సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. గోధుమలకు స్టాండింగ్ పర్మిట్లు యిస్తున్నారన్నారు.

పట్టణంలో పంచదారను సూపర్‌బజార్ ద్వారా మాత్రమే పంపిణీ చేస్తే ఆ పంపిణీని చేపట్టాలని సూపర్‌బజార్ డైరెక్టర్ల సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

రైల్వే సిబ్బందికి ఉచిత న్యాయసలహా: విజయవాడలో ఏర్పాటు

విజయవాడ, మే 15 : సమ్మె చేస్తున్న రైల్వే ఉద్యోగులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందజేయడానికి విజయవాడ న్యాయవాదుల సంఘం ఒక సంస్థాన్ని ఏర్పాటుచేసింది.

మామూలు పరిస్థితి ఏర్పడి, విధాన పరిష్కారం కనుగొనేవరకు ఏలాగా జీతాలులేని రైల్వే ఉద్యోగులను వారి నాయకులను వెంటనే సమీపం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ న్యాయవాదుల సంఘం నిన్న ఒక తీర్మానాన్ని ఆంగీకరించింది.

సంఘర్షణకు స్వస్తి చెప్పి సంప్రదింపుల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవలసిందిగా రైల్వే ఉద్యోగులకు కూడా సంఘం విజ్ఞప్తిచేసింది.

—:o:—

మద్రాసు, మే 15 : దక్షిణ రైల్వేవారు గత 12 రోజులలోను ఎన్నూరు రైల్వే స్టేషన్‌కు చెన్నపట్టిణ్ణ పవర్ స్టేషన్‌కు 26496 టన్నుల బొగ్గును చేర్చారు.



V.V.D
కొబ్బరి నూనె
మీరు ఆకర్షణీయంగా కనిపించాలంటే, ఆకర్షణీయమైన జుత్తు ముఖ్యంగా అవసరం. వి.వి.డి. వారి కర్పూరపు కొబ్బరినూనె, మీ జుత్తు ఒత్తుగా, పొడుగ్గా పెరగడానికి ఎంతో సహాయపడుతుంది; మీ జుత్తు సల్లగా నిగనిగలాడుతూ, మోహింపచేసేటంత అందంగా ఉంటుంది. మీ జుత్తుకు ఒక క్రొత్త శోభను తెస్తుంది, వి.వి.డి. కొబ్బరినూనె. (ప్రతిరోజు) వి.వి.డి. కొబ్బరినూనెనే వాడండి.
అన్ని ప్యాకింగులు. ఆగ్‌మార్క్ గలవి.
వి.వి. ధనుష్కోడి నాడార్ అండ్ సన్స్
91, సౌత్‌రాజా స్ట్రీట్, టుటికొరిన - 628001
EP.VVD-16

Literoof ఆస్ఫాల్టిక్ రేకులకు
అధికంగా ధర చెల్లించుటకు
వినియోగదారుడు యెప్పుడూ సంతోషిస్తాడు!
లైట్‌రూఫ్ (LITEROOF) ఆస్ఫాల్టిక్ రేకులు ఇప్పుడు అధిక ధరకు లభిస్తాయి. అయితే కొద్దిగా పెంచబడిన యీ ధర, వాటిగల అదన శ్రేష్ఠతను మరియు యీ క్రింది కారణములపలన ఇవ్వదగినదే!
* వేసవిలో చల్లగా వుంటాయి
* శీతకాలంలో వెచ్చగావుంటాయి
* నీరు చొరనివి
* కిటుములను చేర్చనివి
* చాలా తేలికైనవి
* విరిగిపోనివి మరియు మృదువైనది
* అగ్నిని చేరనీయనివి
* వెలకొల్పుట సులభము
* సరసమైనవి
ఇప్పుడు లైట్‌రూఫ్ (LITEROOF) మూడు రకములలో లభిస్తున్నాయి:
(1) సాధారణమైనది: రూ. 7/- (2) డీలక్స్: రూ. 8/-
(3) సూపర్ డీలక్స్: రూ. 9/- పన్నులు అదనము
లైట్ రూఫ్ — ఆస్ఫాల్టిక్ రూఫింగ్స్‌నకు మార్గదర్శకులు!
ఉత్పత్తిదారులు:— లైట్ రూఫింగ్స్ లిమిటెడ్
(విదేశీ సహకారముతో ఉత్పత్తి చేయు ఏకైక సంస్థ)
125, లాయడ్స్‌రోడ్, గోపాలపురం, మద్రాసు—600086.
ఫోన్: 83478 & 83479
బొంబాయి ఆఫీసు: 175, సి.ఎస్.టి. రోడ్, కలినా, శాంతా క్రుజ్ ఈస్ట్, బొంబాయి—29. ఫోన్: 536492, 534.
రీజనల్ ఆఫీసు: ఇ—48, ఆనంద్ నికేతన్, న్యూఢిల్లీ—21.
రాబోవు మూడు మాసములలో బొంబాయి ఫ్యాక్టరీ నుండి ఉత్పత్తి ప్రారంభమగును,
మా క్రొత్త లైట్‌రూఫ్ ప్రొడక్టులకు యెదురుచూడండి!
డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ బాలాజీ & కంపెనీ,
పెద్దబొట్లవారి వీధి. గవర్నరుపేట, విజయవాడ—2.

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ — హైదరాబాదు — విద్యుజ్జనక సరంజాము రోజంతా — పరిశ్రమలకు ఉత్తేజాన్ని కలిగిస్తూ గ్రామాలను విద్యుత్తుతో ప్రకాశింపజేస్తూ దగ్గర దగ్గర 800 MW శక్తిని సరఫరా చేస్తూంది.

సూర్యభగవానుడు అనంత శక్తికి ఆధారము — కాని రోజుకు 12 గంటలే లభిస్తుంది. పంద్రెండు గంటలలో ఉత్పాదింపబడే శక్తి భారతదేశపు పరిశ్రమలకు చిన్నచిన్న గ్రామాలకు చాలీ చాలకుండా ఉంటుంది.

ఈ సందర్భంలోనే BHEL-హైదరాబాదు చేదోడు. రోజుకు 24 గంటలు విద్యుజ్జనక శక్తిని కలిగిస్తుంది. విద్యుజ్జనక సరంజాముతో పారిశ్రామిక చక్రాలు తిరుగుతూండడానికి.

BHEL-హైదరాబాదువారి ముఖ్య ఆశయము 110 MW మరియు 60 MW టర్బోసెట్లను తయారు చేయుటయే. ఈ విద్యుజ్జనక సరంజాము వివిధ థెర్మల్ కేంద్రాలకు సరఫరా చేయబడింది: ఎన్నూరు, కొత్తగూడెము, ఇంద్రప్రస్థ, గురునానక్ మరియు హార్డువాగంజ్.

ఇంకా ఇప్పటికిప్పుడే ఫరీదాబాద్, బరౌనీ, పానిపట్, పట్రాతు మరియు ఫంకీ థెర్మల్ కేంద్రాలకు సరఫరా చేయడానికి ఎక్కువగా టర్బోసెట్లను తయారుచేస్తున్నారు.

దీనికి తోడు BHEL-హైదరాబాదువారు తయారుచేసిన పారిశ్రామిక టర్బోసెట్లు అతి శక్తివంతమైనవి బహుముఖంగా వినియోగపడే ప్యాకేజీడీలు భారీ రకపు పేపర్ మిల్లులలో, స్టీల్ ప్లాంటులలో, రిఫైనరీలలోను రసాయనిక ఫ్యాక్టరీలలో, పంచదార మిల్లులలో కావలసిన శక్తి సేదజేస్తూ వారి ప్రాసెస్ అవసరాలను తీరుస్తున్నారు. జెకోస్లోవేకియా స్కోడావారి సహకార సౌజన్యాలతో తయారయే ఈ టర్బోసెట్ల శక్తి శ్రేణి 1.5 నుండి 25 MW.

BHEL హైదరాబాదువారి విస్తృత శ్రేణిలో సెంట్రిఫ్యూగల్ కంప్రెసర్లకు, వర్టికల్ బాయిలర్ మరియు రసాయనిక ఎరువులు, ఉక్కు మరియు ప్రాణవాయువు ఉత్పాదక ప్లాంటులు - ఇంకా ఎన్నో వాటికి విస్తృతంగా వినియోగపడుతున్నాయి. ఒత్తిడి శక్తిని వినియోగించి ఒక చదరపు సెంటీమీటరుకు 350 కిగ్రాల గ్యాస్‌ను సరఫరా చేస్తున్నారు.

పారిశ్రామిక రంగంలో BHEL హైదరాబాదువారి పాత్ర దీంతో పూర్తికాలేదు. 25 KV ల నుండి వోల్టేజీలకు అత్యధిక అయిల్ సర్క్యూటు బ్రేకర్లు, 132 KV ల నుండి వోల్టేజీలకు ఎయిర్ బ్లాస్ట్ సర్క్యూటు బ్రేకర్లను కూడా తయారుచేస్తున్నారు. దీంతోపాటే బాయిలర్ పీడ్ పంపులు కూడా.

నేడు BHEL-హైదరాబాదువారి సంవత్సరపు ఉత్పాదక శక్తి 9,00,000 KW విద్యుజ్జనక సరంజాములు.

వివిధ పరిశ్రమలలో నిపుణతలలో పనిచేసే 8,000 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు. వీరంతా BHEL వారి అభివృద్ధి పొందుతూన్న కుటుంబానికి చెందినవారే.

దేశ సౌభాగ్యానికి శక్తి
HYDERABAD
భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్
(భారతీయ ప్రభుత్వము చేపట్టిన సంస్థ)
హెవీ పవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంటు, రామచంద్రపురము, హైదరాబాదు 500 032
రిజిస్టర్డ్ ఆఫీసు: 18-20 కస్తూర్బాగాంధీ మార్గ్, న్యూ ఢిల్లీ 110 001
SAA/BHEL/1337 TEL

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.